నవతెలంగాణ
మెదక్
1
గురువారం | 01 ఫిబ్రవరి 2024 | www.navatelangana.com

## ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రైవేట్ విద్యాసంస్థల యజమానులు

**నవ తెలంగాణ - సిద్దిపేట**



జిల్లా కేంద్రంలో, వివిధ టౌన్ పరిధిలో, ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న కొందరు ప్రభుత్వ ఉపాధ్యాయులు, వారికీ వచ్చే జీతం ఇంకా చాలదు అన్నట్లు ప్రైవేట్ విద్యాసంస్థలు (స్కూల్స్, కాలేజీలు) నడిపిస్తున్నారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత సంఘర్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు కుంభాల రమేష్ అన్నారు. బుధవారం డీఈఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే... కొందరు ఉపాధ్యాయులు, ఉద్యోగులు ప్రైవేట్ స్కూల్స్, కాలేజీలు నెలకొల్పుతూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రజాక్, పెర్కా శేఖర్, సతీష్, ప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రజాసేవకు విశ్రాంతి ఉండదు

**నవతెలంగాణ - కొండపాక**



ప్రజాప్రతినిధులుగా ప్రజాసేవ చేసే వారికి రిటైర్మెంట్ ఉండదని ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో రామ్ రెడ్డి అన్నారు. కొండపాక మండలం దుద్దెడ గ్రామపంచాయతీ సర్పంచ్ ఆరేపల్లి మహదేవ్ గౌడ్ తన పదవీకాలం ముగిసిన సందర్భంగా పాలకవర్గానికి సహకరించిన క్షేత్రస్థాయి సిబ్బందికి అధికారులను బుధవారం సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు సేవలు అందించే వారిని ఎప్పటికీ మరిచిపోరని సేవ చేయాలనే తపనతో మంచి భావం కలిగి ఉన్న వారికి పదవులు అవే వస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండెల్లి ఆంజనేయులు, మాజీ పి ఏ సి ఎస్ మాజీ చైర్మన్ మంచాల శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్ తదితరులు ఉన్నారు.

# ఇక ప్రత్యేక పాలన




- మేజర్ జీపీలకు గెజిటెడ్ అధికారులు
- అధిక జనాభా ఉన్న వాటికి ఎంపీడీఓలు
- స్పెషలాఫీసర్, కార్యదర్శికి జాయింట్ చెక్‌పవర్
- 3న మంత్రి సీతక్క మార్గదర్శకం

### మండలాలవారీగా స్పెషలాఫీసర్ల ఖరారు

**గ్రామ పంచాయతీల పాలకవర్గం పదవీ కాలం పూర్తవ్వడంతో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభం కానుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక అధికారుల పాలన అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం విదితమే. మేజర్, మైనర్ పంచాయతీలకు గెజిటెడ్, నాన్‌గెజిటెడ్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించారు. జిల్లాస్థాయి అధికారులు ఆయా మండలాలకు ప్రత్యేక అధికారులుగా ఉంటూ ప్రత్యేక పాలన సవ్యంగా కొనసాగేలా చూడనున్నారు. ఈ నెల 3న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మార్గనిర్దేశం చేయనున్నారు. ఇప్పటికే మూడు జిల్లాల కలెక్టర్లు స్పెషలాఫీసర్లను ఖరారు చేశారు. పాలక వర్గం రద్దవ్వడంతో ఇక నుంచి పంచాయతీ పాలనా వ్యవహారాలు, ప్రజల అవసరాలు, అభివృద్ధి పనులన్నీ ప్రత్యేక అధికారుల ద్వారా కొనసాగనున్నాయి.**

**నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి**

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీ పాలక వర్గాల ఐదేళ్ల పదవీ కాలం ముగిసింది. ఇక నుంచి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనుంది. స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించలేని పరిస్థితులున్నందున రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలన తీసుకొచ్చింది. తెలంగాణ వచ్చాక ప్రత్యేక అధికారుల పాలన పెట్టడం రెండో సారి అవుతుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో 1615 గ్రామ పంచాయతీలున్నాయి. వీటికి ప్రత్యేక అధికారుల్ని నియమించినందున వారి సారథ్యంలోనే పంచాయతీల పాలన వ్యవహారాలు నడవనున్నాయి.

**ప్రత్యేక అధికారుల పాలన**

గ్రామ పంచాయతీ పాలక వర్గంలోని సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల పదవి కాలం ముగిసినందున ప్రత్యేక అధికారులు ఆ భాద్యతల్ని నిర్వహించనున్నారు. సంగారెడ్డి జిల్లాలో 647, మెదక్ జిల్లాలో 469, సిద్దిపేట జిల్లాలో 499 గ్రామ పంచాయతీలున్నాయి. వీటిని పరిపాలన వ్యవహారాలు, ప్రజల అవసరాలకు సంబంధించి తాగునీరు, మురుగు కాల్వలు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, పచ్చదనం, పన్నుల వసూళ్లు, నిర్మాణాలకు అనుమతులు, ఇతర పనులన్నీ కూడా ప్రత్యేక అధికారులు నిర్వహించనున్నారు. మేజర్ గ్రామ పంచాయతీలకు గెజిటెడ్ అధికారుల్ని ప్రత్యేక అధికారులు, జనాభా అధికంగా ఉన్న జీపీలకు ఎంపీడీఓలు, ఆ తర్వాత జనాభా కల్గిన గ్రామాలకు డిప్యూటీ తహసీల్దారు, మండల పంచాయతీ అధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్, గ్రామీణాభివృద్ధి, ఇతర శాఖలకు సంబంధించిన ఎఈలు, సూపరిటెండెంట్లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, ఇతర శాఖల అధికారుల్ని ప్రత్యేక అధికారులుగా నియమించారు. వీరంతా కూడా ఈ నెల 2 నుంచి విధులు నిర్వహించనున్నారు. ఆయా గ్రామాలకు కేటాయించిన అధికారులు ఇప్పటికే ఆ గ్రామాలకు సంబంధించిన పరిపాలనా వ్యవహారాల గురించి తెలుసుకుంటున్నారు. పదవి కాలం ముగిసినందున గ్రామ పంచాయతీలకు సంబంధించిన రికార్డులను పంచాయతీ కార్యదర్శులు ఇప్పటికే స్వాధీనం చేసుకున్నారు.

**ప్రత్యేక అధికారి, కార్యదర్శికి చెక్‌పవర్**

గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనున్నందున నిధుల డ్రా, జమలకు సంబంధించి చెక్ పవర్‌ను ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శికి జాయింట్ చెక్ పవర్ ఇవ్వనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం సంతకాల కీలను ఇవ్వనుంది. గతంలో పాలక వర్గంలోని సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు జాయింట్ చెక్‌పవర్ ఉండేది. ప్రస్తుతం పాలక వర్గం లేనందున ఇద్దరు కూడా ప్రభుత్వ అధికారులు గ్రామ పంచాయతీకలు వచ్చే రాష్ట్ర ఫైనాన్స్, సెంట్రల్ ఫైనాన్స్ నిధుల్ని డ్రా చేయడం, జమ చేయడం, ఖర్చు చేయడమంతా వీరిద్దరి పర్యవేక్షణలో జరగనుంది. నిధుల విషయంలో ఏలాంటి తప్పిదాలు జరిగినా చట్టపరంగా జాయింట్ చెక్‌పవర్ ఉన్న ప్రత్యేక అధికారి, కార్యదర్శి బాధ్యత వహించాల్సి ఉంటది.

**కోర్టును ఆశ్రయించిన సర్పంచులు**

రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు ప్రత్యేక పాలన అమల్లోకి రానున్న నేపథ్యంలో సర్పంచ్‌లో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సర్పంచ్‌లకు మరికొంత కాలం పదవి బాధ్యతలు అప్పజెప్పాలని కోరుతూ వచ్చిన సర్పంచ్‌లు ఏకంగా కోర్టు మెట్లెక్కారు. ఐదేళ్ల పదవి కాలంలో గ్రామాభివృద్ధి, ప్రజా అవసరాల కోసం చేసిన పనులకు సంబంధించి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఒక్కొ జీపీలో కనీసం పది లక్షల మేరకు బిల్లులు రావాలి. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంలో చేపట్టిన క్రీడా ప్రాంగణాలు, వైకుంఠదామాలు, రైతు వేదికలు, ప్రకృతి వనాలు, మన ఊరు-మన బడి కింద వివిధ రకాల పనుల్ని సర్పంచ్‌లు చేశారు. సకాలంలో బిల్లులు రాకపోవడంతో సర్పంచ్‌లో అప్పులు చేయాల్సి వచ్చింది. అట్టి బిల్లుల్ని చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మరో పక్క ఐదేళ్ల పదవి కాలం ముగిసినందున వెంటనే స్థానిక సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికలు జరపాలనే డిమాండ్ కూడా ఉంది.

## చెరువు కుంటలను ప్రభుత్వం కాపాడాలి

**తెలంగాణ ఫిషరీష్ సొసైటీ వ్యవస్థాపకులు పిట్టల రవీందర్ ముదిరాజ్**

**నవతెలంగాణ జిన్నారం**




రాష్ట్ర ప్రభుత్వం చెరువు కుంటలను కాపాడాలని, మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ ఫిషరీ సొసైటీ వ్యవస్థాపకులు పిట్టల రవీందర్ ముదిరాజ్ అన్నారు. జిన్నారం మండలం గడ్డపోతారం పులిగిల్ల ఫంక్షన్ హాల్‌లో బుధవారం సంగారెడ్డి జిల్లా ఫిషరీస్ సొసైటీ అధ్యక్షుడు సుంకరబోయిన మహేష్ ముదిరాజ్ నేతృత్వంలో సొసైటీ మండల, మున్సిపాలిటీ నూతన అధ్యక్షులను ఎన్నుకున్నారు. అదే విధంగా ఫిషరీస్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి ఎంపీ మాణిక్యరావుతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా పిట్టల రవీందర్ మాట్లాడుతూ రిజర్వాయర్లలో సోలార్ సిస్టం ఏర్పాటు చేయొద్దని డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా ఫిషరీ సొసైటీ నూతన కమిటీ ఉపాధ్యక్షుడిగా గ్యారాల శ్రీను, ప్రధాన కార్యదర్శిగా గారల మల్లేష్, కార్యదర్శిగా పర్వతాలు, గోపాల్, పటాన్చెరు నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలుగా నీలం లత, ఉపాధ్యక్షులుగా వీరేష్ ప్రధాన కార్యదర్శి చింతల వీరేష్ జిన్నారం మండలం మహిళా అధ్యక్షురాలుగా అంబటి కృపారాణి, జన్నారం మండల అధ్యక్షులుగా మాచునూరి వెంకటేష్, గుమ్మడిదల మండల అధ్యక్షుడుగా కొరివి సురేష్, అమీన్పూర్ మండలం అధ్యక్షులుగా మన్నె రాములు, రామచంద్రపురం మండల అధ్యక్షులుగా బాలకృష్ణ, కంది మండల అధ్యక్షుడుగా కృష్ణ, పటాన్చెరు మండల అధ్యక్షులుగా ఆకుల చంటి, బొల్లారం మున్సిపల్ అధ్యక్షుడుగా దంతి శంకర్, మహిళా అధ్యక్షురాలుగా శశికళ, అమీన్పూర్ మున్సిపాలిటీ అధ్యక్షునిగా ప్రకాష్, తెల్లాపూర్ మున్సిపల్ అధ్యక్షులుగా లక్ష్మణ్, కార్యదర్శులను ఉపాధ్యక్షులను ఎన్నుకున్నారు.

## వేలల్లో పర్వతారోహకులను సృష్టించాలనేదే లక్ష్యం

**ఎవరెస్ట్ పర్వతారోహకురాలు పూర్ణ**

**నవ తెలంగాణ పటాన్‌చెరు**



భవిష్యత్తులో మరో వెయ్యి మంది పర్వతారోహకులను సృష్టించాలన్నదే తన లక్ష్యమని, తనకు మద్దతు నిచ్చిన సమాజానికి తిరిగి ఇవ్వాలనేదే తన ఆకాంక్ష అని ఎవరెస్ట్ పర్వతారోహకురాలు, ప్రపంచంలోని ఏడు ఎత్తయిన శిఖరాలను అధిరోహించి, ప్రస్తుత ట్రాన్సెంట్ పర్వతారోహక శిక్షణ సంస్థ (టార్క్) డైరెక్టర్ పూర్ణ మాలావత్ చెప్పారు. 'అమృత్కాల్ విమర్శ్ వికాసిత్ భారత్-2024' ప్రసంగపరంపరలో భాగంగా 'విభిన్న అభివృద్ధి కార్యక్రమాలపై క్రీడల ప్రభావం, భారత విధానాలు' అనే అంశంపై బుధవారం ఆమె అతిథ్య ఉపన్యాసం చేశారు. పూర్ణ తన తల్లిదండ్రులు, గురువు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, శిక్షకుడు శేఖరబాబు తదితరులు తన ప్రయాణంలో ఇచ్చిన మద్దతు, మార్గదర్శనాలను ఆమె మననం చేసుకున్నారు. విద్యార్థులతో ముఖాముఖి చర్చించే అవకాశం కల్పించిన గీతమ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నిజామాబాద్ జిల్లా, సరికొండ మండలం, పాకాల గ్రామానికి చెందిన పూర్ణ అతి పిన్న వయస్సులోనే (13 సంవత్సరాల నాలుగు నెలలు) ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి అంతర్జాతీయ గుర్తింపు పొందడమేగాక, 2022లో ప్రపంచంలోని ఏడు ఎత్తయిన పర్వత శిఖరాలను అధిరోహించిన వ్యక్తిగా రికార్డు నెలకొల్పారు. ఫోర్బ్స్ ఇండియా- 2020 స్వీయ- నిర్మిత మహిళల జాబితాలో చోటు దక్కించుకోవడమే గాక, ఆమె అద్భుత ప్రయాణంపై 'పూర్ణ: కరేజ్ హాస్ నో లిమిట్' (ధైర్యానికి పరిమితి లేదు) పేరిట చలన చిత్రం, 'పూర్ణ' పేరుతో అపర్ణ తోట ఆమె జీవిత చరిత్రను రచించిన విషయం విదితమే. పూర్ణ మనోధైర్యం, దృఢ సంకల్పాల నుంచి గీతం విద్యార్థులు, అధ్యాపకులు ప్రేరణ పొందారు.

## అక్రమంగా నల్ల మట్టి రవాణా

**సంబంధం లేదంటున్న తహసీల్దార్**

**నవతెలంగాణ - గుమ్మడిదల**





గుమ్మడిదల మండలం బొంతపల్లి పారిశ్రామిక వాడలోని మైత్రి డ్రగ్స్ పరిశ్రమ వ్యర్థాలను నల్ల మట్టిలో కలిపి పంట పొలాలకు తరలిస్తున్న విషయాన్ని తహసీల్దార్ గంగా భవానీ దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ తమకు ఎలాంటి సంబంధం లేదని, ఆ ఇట్టి విషయాన్ని మైనింగ్ అధికారులకు తెలియజేయాలని చెప్పారు. సామాన్యులు ఇంటి నిర్మాణానికి మట్టిని వాడుకుంటే రెవెన్యూ అధికారులు అడ్డుకున్న దాఖలాలు ఎన్నో ఉన్నాయి. పరిశ్రమ నుంచి వ్యవసాయ పంట పొలాలకు వ్యర్థాలను కలిపిన మట్టిని తరలించడానికి హెచ్ఎండీఏ అనుమతులు ఉన్నాయని ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మట్టి తరలించడానికి తమరి దగ్గర ఉన్న అనుమతి పత్రాలు చూపించాలని పరిశ్రమ యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే తమ వద్ద ఎలాంటి పత్రాలు లేవని వివరణ ఇచ్చారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## విద్యార్థుల ప్రతిభ భలే బాగు

**ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి**

**నవతెలంగాణ- గజ్వేల్**



గజ్వేల్ పట్టణానికి చెందిన ఇరువురు విద్యార్థులు చూపిన ప్రతిభ భలే బాగుందని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. ఇటీవల అంతర్జాతీయ కరాటే పోటీలో విజయం బంగారు పతకాలు సాధించినట్లు తెలుసుకొని బుధవారం ఆ విద్యార్థుల ఇంటికి వెళ్లి ఆయన అభినందించారు. గజ్వేల్ పట్టణానికి చెందిన ప్రగతి స్కూల్ విద్యార్థులు రామకృష్ణ, రఘురాం లను భలే విద్యార్థులను కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కృషి, పట్టుదలతో చిన్నతనంలోనే ఈ అన్న తమ్ముళ్లు ఇద్దరు కరాటే పోటీలో బంగారు పతకాలు సాధించడం గజ్వేల్ కే గర్వకారం అన్నారు. ఈ రామకృష్ణ, రఘురాంలు మరెన్నో పతకాలు సాధించాలని అభినందించారు. శ్రీరామకోటి భక్త సమాజం అధ్యకులు, రామకోటి రామరాజు కుమారులు కావడం వారిని ప్రోత్సహించి ముందుకు తీసుకువెళ్లడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ దూలం కృష్ణ పాల్గొన్నారు.

## అట్రాసిటీ ఫిర్యాదుపై ఏసీపీ విచారణ



**నవతెలంగాణ-మర్కుక్**

మండలంలోని చేబర్తికి గ్రామానికి చెందిన లింగని రవీందర్, మాజీ సర్పంచ్ బీచోటి అర్జున్ సింగ్ మధ్య దశాబ్దాల నుంచి భూ వివాదం ఉంది. ఇందులో రవీందర్ కుటుంబ సభ్యులు కబ్జాలో ఉన్నారు. ఈ భూమి తమకే చెందుతుందంటూ అర్జున్ సింగ్ కుమారులు, మరి కొందరితో కలిసి మంగళవారం జేసీబీతో ఆ భూమిని చదును చేసేందుకు వచ్చారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య గొడవ జరిగింది. ఈ గొడవలో రవీందర్‌ను కులం పేరుతో దూషిస్తూ రవి అతని కుటుంబ సభ్యులపై దాడి చేశారని మర్కుక్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై గజ్వేల్ ఏసీపీ రమేష్ ఎస్ఐతో కలిసి బుధవారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురిని విచారించి, కేసుకు సంబంధించిన సాక్షాధారాలను సేకరించారు. విచారణ పూర్తికాగానే చర్యలు చేపడతామన్నారు. భౌతిక దాడులకు ఎవరైనా పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

## ఈవీఎంల నిర్వహణ పూర్తి చేయాలి

**రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి లోకేష్ కుమార్**

**నవతెలంగాణ - మెదక్**



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈవీఎంల నిర్వహణ ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్‌ను రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి లోకేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి లోకేష్ కుమార్ అధ్యక్షతన రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం హైదరాబాద్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి మాట్లాడుతూ త్వరలో పార్లమెంట్ ఎన్నికలు రానున్న సందర్భంగా జిల్లా యంత్రాంగం ఈవీఎం నిర్వహణ ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఈవీఎంలను తనిఖీ చేసి పరిశీలించాలన్నారు. ఎన్నికల నిర్వహణకు జిల్లాలోని నియోజకవర్గాల వారీగా అవసరమైన ఈవీఎం, వీవీప్యాట్లను కేటాయించాలన్నారు. వీటి నిర్వహణ కోసం సిబ్బంది కేటాయింపు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈవీఎంలలో సమస్యలుంటే ఈసీఐ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఈవీఎంలను, వీవీప్యాట్ల కోసం తగిన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈసీఐ నిబంధన మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని తెలిపారు.

## చదువుతోనే అభివృద్ధి

- బాగా చదివి ఉన్నతంగా ఎదగాలి
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**నవతెలంగాణ-కల్హేర్**



చదువుతోనే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతామని, ప్రతి విద్యార్థి కష్టపడి చదివుకుని ఉన్నతంగా ఎదగాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సిర్గాపూర్ మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. సిర్గాపూర్‌లో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని, సిర్గాపూర్ కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం నిర్మించిన భవనాన్ని, సర్వోదయ గ్రామసేవ ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ విద్యకు మించిన శక్తి ఏదీ లేదని, చదువుతోనే అన్ని విధాలా వృద్ధిలోకి వస్తామని అన్నారు. విద్యార్థులు తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకుని పట్టుదలతో చదివి, అనుకున్నది సాధించాలన్నారు. అన్నింటిని అధిగమించేలా ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని, అనుకున్న లక్ష్యం సాధించేలా నిబద్ధతతో చదవాలని అన్నారు. బాగా చదువుకుని సమాజంలో ఉన్నతంగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. విద్య, ఆరోగ్య రంగాలు అభివృద్ధి చెందితే గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. సిర్గాపూర్‌లో సర్వోదయ గ్రామ సేవ ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే డాక్టర్ పట్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదువుకొని అన్ని విధాలుగా ఎదగాలన్నారు. ఏ సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. సిర్గాపూర్ మండలంలోని తండాలన్నింటికీ బీటీ రోడ్లు వేయాలని, సిర్గాపూర్, నారాయణఖేడ్‌లలో ఆధార్ సెంటర్లు అదనంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమాలలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, ఇన్కమ్ టాక్స్ జాయింట్ కమిషనర్ సుధాకర్ నాయక్, ఆర్డిఓ వెంకటేష్, మండల తాసిల్దార్లు, ఎంపీడీవోలు, జడ్పిటిసి రాఘవరెడ్డి, ఎంపీపీ మహిపాల్ రెడ్డి , ఎం ఈఓ శంకర్, స్థానిక గ్రామ సర్పంచ్ స్వప్న శంకరయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ నిర్వాసితుల అంశంపై మున్సిపల్ సమావేశంలో చర్చ

- సమస్యలను అధికారులు పరిష్కరించాలి
- మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల
- మున్సిపల్ సాధారణ సమావేశం

**నవ తెలంగాణ-సిద్దిపేట**



సిద్దిపేట పట్టణంలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ నిర్మాణం కోసం ఓ వ్యక్తికి సంబంధించిన స్థలాన్ని తీసుకున్నందుకు, నష్టపరిహారంగా ఇతర ప్రాంతంలో స్థలం కేటాయించాలని గత మున్సిపల్ సాధారణ సమావేశంలో ఏజెండాలో అంశం పొందుపర్చగా అభ్యంతరాలు తెలిపామని, మినిట్స్ బుక్కులో ఆ అంశాన్ని ఎలా రాస్తారని, దానిపై సర్వే చేయనిది ఎలా నిర్ణయం తీసుకుంటారని, కౌన్సిల్ ఆమోదం లేదంటూ కొందరు కౌన్సిలర్లు బుధవారం అభ్యంతరం తెలిపారు. దీంతో సాధారణ సర్వసభ్య సమావేశంలో కొంతసేపు కౌన్సిలర్లు అభ్యంతరంతో చర్చ జరిగినట్లు కౌన్సిలర్లు తెలిపారు. పట్టణ పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజుతో కలిసి మున్సిపల్ సాధారణ సమావేశం బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు అధ్యక్షతన జరిగింది. పట్టణంలోని పలు వార్డుల కౌన్సిలర్లు మాట్లాడుతూ.. తమ తమ వార్డులలో అసంపూర్తిగా ఉన్న పెండింగ్ పనులను తొందరగా పూర్తి చేయాలని, డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి చేయాలని, హరితహారం మొక్కలకు డబ్బులు ఎలా కేటాయించారని, పలు సమస్యలను లేవనెత్తారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ సంబంధిత అధికారులను వార్డులలో పర్యటించి పనులను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణంలోని ప్రతి స్ట్రీట్ లైట్ వెలగాలని సంబంధిత అధికారులను అదేశించారు. మున్సిపాలిటీ డి.ఈ, ఏఈలు, సానిటరీ ఇన్స్పెక్టర్‌లు, అధికారులందరు పట్టణంలో ఎప్పటికప్పుడు పర్యటించాలని సూచించారు. పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాలని సూచించారు. కౌన్సిల్ సమావేశం అనంతరం కౌన్సిలర్లు మాట్లాడుతూ తమ ఇంటికి పంపించిన ఎజెండా కాపీలో ఆరు అంశాలు మాత్రమే ఉన్నాయని, తీరా సమావేశంలో మరికొన్ని అంశాలతో కూడిన ఎజెండా కాపీలను అధికారులు అందించారని, వాటిపై అప్పటికప్పుడే ఏ విధంగా తమ అభిప్రాయాలు చెప్పాలో తెలవలేదని అన్నారు. మినిట్స్ బుక్కులో సరిగా అంశాలు రాయడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, కో-అప్షన్ సభ్యులు, మున్సిపల్ ,రెవెన్యూ, ఎలాక్ట్రిసిటీ, పబ్లిక్ హెల్త్ అధికారులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం

- 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి
- సమ్మె కరపత్రం విడుదల చేసిన సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు, జిల్లా మాజీ అధ్యక్షులు అతిమేల మాణిక్

**నవతెలంగాణ నారాయణఖేడ్‌రూరల్**



కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తోందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. బుధవారం నారాయణఖేడ్‌లో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు, జిల్లా మాజీ అధ్యక్షులు అతిమేల మాణిక్ ఆధ్వర్యంలో సమ్మె కరపత్రం విడుదల చేశారు. సీఐటీయూ మాజీ జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్‌తో కలిసి సాయిలు మాట్లాడుతూ పదేళ్లుగా కార్మికులు, రైతులు, ప్రజల సమస్యలు పరిష్కరించకుండా అచ్ఛేదిన్ ఆయేగా.. మేకిన్ ఇండియా అంటూ మోసపూరిత నినాదాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం నేటికీ ఏం చేయలేకపోయిందని ఆరోపించారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు, పేద కుటుంబానికి రూ.15 లక్షలు వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని, ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చి పది సంవత్సరాలైనా నేటికీ అతీగతి లేదన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కుల మీద దాడి చేసి నాలుగు లేబర్ కోడ్లు తెచ్చి పెట్టుబడిదారులకు అనుకూలంగా నిర్ణయాలు చేసిందని విమర్శించారు. రైతాంగాన్ని ఆదుకుంటామని చెప్పిన ప్రభుత్వం రైతులను మోసం చేసి నల్ల చట్టాలు తీస్తే చట్టాలకు వ్యతిరేకంగా సంవత్సరం పాటు పోరాటం చేసి మోడీ మెడల్వంచన చరిత్ర రైతాంగానికి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి కూలీలకు ఉపాధి లేకుండా నిధులు తగ్గించి వారి పొట్టగొడుతోందన్నారు. ధరలు విపరీతంగా పెంచి మధ్యతరగతి ఉద్యోగులు, ప్రజల నడ్డి విరిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాల్సిన రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మిక కర్షక రైతు సంఘాలు ఐక్యంగా ఉద్యమించి మోడీకి గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, యూనియన్ ప్రాజెక్ట్ నాయకురాలు నాగేశ్వరి, అనురాధ, స్వరూప మున్సిపల్ యూనియన్ నాయకులు ప్రసాద్ రాజు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

**నవ తెలంగాణ -దుబ్బాక**



కేంద్రంలోని మోదీ సర్కార్ అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న దేశ వ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి జిభాస్కర్ కోరారు. అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. బుధవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట సీడీపీఓ చంద్రకళకు అంగన్వాడీ టీచర్లతో కలిసి సమ్మెకు సంబంధించిన నోటీసు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ కార్మిక సంఘాలు, వివిధ రంగాల ఉద్యోగ సంఘాలు,అఖిల భారత ఫెడరేషన్లు,సంయుక్త కిసాన్ మోర్చా,జాయింట్ వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 16న అఖిల భారత స్థాయిలో కార్మికుల సమ్మెతో పాటు గ్రామీణ భారత్ బంద్ కు పిలుపునిచ్చిందని వెల్లడించారు. కార్మిక వ్యతిరేకమాలు లేబర్ కోడ్లను విద్యుత్ సొను బిల్లు 2022,ప్రభుత్వ రంగ సంస్థల వాటాల్ని అమ్మడం,ప్రైవేటీకరణ చేయడం,జాతీయ నూతన విద్యా విధానం- 2022 లాంటి వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీ టీచర్లకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీని చెల్లించి రిటైర్మెంట్ పెన్షన్ రూ.10 వేలు చెల్లించాలని,అలాగే వారికి ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా కోశాధికారి జీ.పద్మ ,టీచర్లు నాగరాణి, జ్యోతి, రమ, యశోద, దీనమ్మ, అనురాధ, సునంద, రేఖ తదితరులు పలువురున్నారు.

## చిన్నపిల్లల్లో పోషకాహార లోపం లేకుండాచూడాలి

- తల్లులకు అవగాహన కల్పిస్తేనే ప్రయోజనం
- అంగన్వాడీ టీచర్లు పనిలో శ్రద్ధ చూపెట్టాలి
- జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్

**నవ తెలంగాణ కొమురవెల్లి**



చిన్నపిల్లలలో పోషకాహార లోపం లేకుండా చూస్తేనే భవిష్యత్‌తరాలు బాగుంటాయని జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్ అన్నారు. బుధవారం మండలంలోని గౌరయపల్లి గ్రామంలో చిన్నపిల్లలలో పోషక ఆహారలోపం ఉంటే వచ్చే సమస్యలపై తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీలలో ఉండే పిల్లల ఎదుగుదలపై ప్రత్యేక యాప్ లో జిల్లా అధికారులకు సమర్పించిన నివేదికలో ఎత్తుకు తగ్గ బరువు లేని ఏడుగురు పిల్లలను అడిషనల్ కలెక్టర్ గుర్తించారు. అందుకు అనుగుణంగానే పిల్లల తల్లిదండ్రులతో పాటు అంగన్వాడి టీచర్లకు ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంగన్వాడి టీచర్లు చిన్నపిల్లల తల్లులకు గర్భిణీలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందే విధంగా చూస్తూ ఆహార నియమాల పట్ల సరియైన అవగాహన కల్పించాలని ఆదేశించారు. స్త్రీలు రక్తహీనతకు గురికాకుండా పిల్లల్లో పోషకాహార లోపం లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అంగన్వాడి టీచర్లు వారి పనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. టీచర్ వివరించాల్సిన అంగన్వాడి ప్రాజెక్టు వివరాలను మండల సూపర్వైజర్ సమావేశంలో వివరించడంతో టీచర్ కు ప్రాజెక్టుపై అవగాహన లేదా అంటూ సూపర్వైజర్ ను అడిషనల్ కలెక్టర్ మందలించారు. అంగన్వాడి సెంటర్లలో ఏదైనా సమస్య తలెత్తితే తల్లులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని అడిషనల్ కలెక్టర్ కోరారు. అంగన్వాడి సెంటర్ చిన్నపిల్లల్లో ఉన్న సమస్య గుర్తించి ప్రత్యేకంగా అవగాహన సదస్సును నిర్వహించిన అడిషనల్ కలెక్టర్ ను గ్రామస్తులు అభినందించారు. సర్పంచ్ సద్ది కృష్ణారెడ్డి, ఎంపీడీవో అనురాధ, ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ కొయ్యడ రాజమణి శ్రీనివాస్, ఏరియా వైద్య అధికారుల బృందం ఐసిడిఎస్ అధికారులు, అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీసీల అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడాలి





**నవతెలంగాణ-కొండాపూర్**

తెలంగాణ నూతన ప్రభుత్వం బీసీల అభివృద్ధికి పాటుపడాలని బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని సెక్రటేరియట్‌లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి.. బీసీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తోడ్పాటు అందించాలని కోరారు. రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అధ్యక్షతన కులాల వారిగా జనాభ లెక్కలు తీసి పంచాయతీరాజ్ ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో 22శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను ఎన్నికల వాగ్దానం మేరకు 42 శాతానికి పెంచాలని విన్నవించారు. నామినేటెడ్ పదవుల్లో బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఆయనతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



**నవతెలంగాణ-గుమ్మడిదల**

మండల పరిధిలోని బొంతపల్లి, వీరన్నగూడెం, గుమ్మడిదల గ్రామాల్లో రూ.2.20 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన యూజీడీలు, సీసీరోడ్లు, కమ్యూనిటీ హాళ్లను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి స్థానిక మండల ప్రజా ప్రతినిధులతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు చేసిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్, సర్పంచులు చిమ్ముల నరసింహారెడ్డి, అలేటి నవీన శ్రీనివాస్ రెడ్డి, పొన్నబోయిన మమతా వేణు, బీఆర్ఎస్ నాయకులు,మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో నెల రోజులపాటు పోలీసు యాక్ట్ అమలు



**నవతెలంగాణ-సంగారెడ్డి**

జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (ఫిబ్రవరి 1వ తేది నుంచి 29 వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించొద్దన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి సహకరించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి

**నవతెలంగాణ-జిన్నారం**

ప్రజాభివృద్ధికి నిర్విరామంగా అహర్నిశలు కృషి చేస్తామని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని సోలక్పల్లి, ఇమామ్‌నగర్ గ్రామాల పరిధిలో రూ.25 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన పల్లె ప్రకృతి వనం, తెలంగాణ క్రీడా ప్రాంగణం, యుజీడీ పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, సోలక్‌పల్లి సర్పంచ్ దాసరి శ్రీకాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నేత వెంకటేశం గౌడ్, ఎంపీటీసీ స్వాతి ప్రభాకర్ రెడ్డి, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లీపూర్ మాజీ సర్పంచ్‌కు ఎమ్మెల్యే పరామర్శ



**నవతెలంగాణ-జహీరాబాద్**

అల్లిపూర్ మాజీ సర్పంచ్ బాబు సతీమణి నదిమిదొడ్డి చంద్రకళ మృతి చెందింది. ఈ విషయం తెల్సుకున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు బుధవారం అల్లీపూర్‌లోని బాబు నివాసానికి వెళ్లి పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బండి మోహన్, మాజీ ఎంపీటీసీ రాజేందర్, మాజీ హద్నూర్ సర్పంచ్ స్వామి దాస్, ఈదులపల్లి మాజీ సర్పంచ్ బస్వరాజ్ పటేల్, యువ నాయకులు మిథున్ రాజ్,ఎస్సీ సెల్ పట్ట ణాధ్యక్షులు శివప్పా, మోహన్, దీపక్, ప్రభాకర్, తిమోతి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 13న సదరం శిబిరం

**నవతెలంగాణ-సంగారెడ్డి**

ఈనెల 13న సదరం శిబిరం ఉంటుందని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ గాయత్రి దేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 6న స్లాట్స్ బుక్ చేసుకున్న వారికి సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో 13న సదరం శిబిరం ఉంటుందన్నారు. సదరం శివరానికి హాజరయ్యే వారు స్లాట్ బుకింగ్ రసీదు తప్పనిసరి తీసుకొని రావాలన్నారు. ఏ రకమైన దివ్యంగత్వం అయితే ఉంటుందో దానికి సంబందించిన స్లాట్ మాత్రమె నమోదు చేసుకోవాలన్నారు. ఆధార్ కార్డు, పాస్ ఫోటో సంబందిత మెడికల్ రిపోర్ట్స్ తప్పనిసరి అని అన్నారు.


## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు కృష్ణాపూర్ విద్యార్థుల ఎంపిక



**నవతెలంగాణ-కల్హేర్**

ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా సీనియర్ బాలికల ఖోఖో పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన కృష్ణా పూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కాగా జెడ్పీహెచ్ఎస్ కృష్ణాపూర్ పాఠశాల చెందిన విద్యార్థినులు గాయత్రి, సంయుక్త, వర్ష కవిత, హర్షిత, సౌమ్య, శ్రీలత, మధుప్రియ, హారిక గల జట్టు ఉత్తమ ప్రతిభ కనబర్చి ఉమ్మడి మెదక్ జిల్లా సీనియర్ బాలికల ఖోఖో పోటీల్లో రెండో స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా వారి టీం నుంచి అద్భుత ప్రతిభ కనబర్చిన జె.వర్ష, జి.సంయుక్త, ఎస్.కవిత, డి పూజలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పీఈటి రాములు మాట్లాడుతూ.. క్రీడలతో క్రమశిక్షణ, మాన సికల్లాసం కలుగుతుందన్నారు. పోటీల్లో తమ స్కూల్ విద్యార్థులు రెండో స్థానంలో నిలవడం సంతోషంగా ఉందన్నారు. నల్గొండ జిల్లా భువనగిరిలో ఈనెల 9, 10, 11 తేదీల్లో జరగనున్న రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొంటారని పీఈటీ తెలిపారు.


## కేజీబీవీలో తహసీల్దార్ ఆకస్మిక తనిఖీలు



**నవతెలంగాణ-ఝరాసంగం**

కేజీబీవీ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఝరాసంగం తహసీల్దార్ సంజీవరావు అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సిబ్బ ందితో కలిసి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం అందించిన మెనూ ప్రకారం ప్రతిరోజు వడ్డించా లన్నారు. విద్యార్థులకు అందించాల్సిన భోజనంలో ఆకు కూర, నెయ్యి పెట్టాల్సి ఉండగా కట్టుచారు, వంకాయ మాత్రమే విద్యార్థులకు పెట్టడంపై పాఠశాల ప్రత్యేక అధికారి పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశిం చారు. భోజనం నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం భోజనంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తహశీల్దార్ పాఠశాలకు సంబంధించిన వివరాలు అడిగితే సరియైన సమాధానం చెప్పకుండా దాటవేసే ధోరణిలో సమాధానం ఇచ్చారు.

## కంచి పీఠాధిపతికి ఘన స్వాగతం



**నవతెలంగాణ-న్యాల్‌కల్**

మండలంలోని రేజింతల్ సిద్ధి వినాయక ఆలయానికి మొట్టమొదటిసారిగా జగద్గురు కంచి కామకోటి పీఠాధిపతి స్వామివారు బుధవారం విచ్చేశారు. కాగా ఆయనకు ఆలయ ముఖద్వారం నుంచి రథంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో అర్చకులు, భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో కలశాలతో భక్తి పాటలతో స్వాగతించారు. జహీరాబాద్ రూరల్ సీఐ నోముల వెంకటేష్, ఎస్సై రామునాయుడు తమ్ సిబ్బందితో కలిసి పటిష్ట భద్రత చేపట్టారు.

## ప్రజా ప్రతినిధులకు సన్మానం

**నవతెలంగాణ-జోగిపేట**

ఐదేండ్లుగా గ్రామానికి సేవలందించిన మండల పరిధిలోని అక్సాన్ పల్లి సర్పంచ్ నరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ జగదీశ్వర్ లతో పాటు గ్రామపంచాయతీ వార్డు సభ్యులను జెడ్పీటీసీ కే .రమేష్, ఎంపీటీసీ మమత రాజులు బుధవారం ఘనంగా సన్మానించారు. పంచాయతీ కార్యాలయంలో శాలువా, పూలమాలతో వారిని సన్మరించారు. కొన్నేండ్లుగా గ్రామానికి సేవలందించి బదిలీపై వెళ్లిన పంచాయతీ సెక్రటరీ రమేష్‌ను కూడా సన్మానించారు. నూతనంగా వచ్చిన పంచాయతీ సెక్రెటరీకి స్వాగతం పలికారు.

# గ్రామాభివృద్ధిలో విద్యా, ఆరోగ్య రంగాలే కీలకం

- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్**

గ్రామాభివృద్ధిలో విద్యా, ఆరోగ్య రంగాలే కీలకమైనవని.. ఆ రెండు అభివృద్ధి చెందితే గ్రామమంతా అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. నారాయణఖేడ్ మండలంలో స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డితో కలిసి బుధవారం పలు అభివృద్ధి కార్యక్ర మాల్లో కలెక్టర్ పాల్గొన్నారు. మండలంలోని పంచగామలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యకు మించిన శక్తి ఏదీ లేదని, చదువుతోనే అన్ని విధాల వృద్ధిలోకి వస్తామన్నారు. విద్యార్థులు తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకుని పట్టుదలతో చదివి, అనుకున్నది సాధిం చాలన్నారు. అన్నింటిని అధిగమించేలా ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని, అనుకున్న గోల్ సాధించేలా నిబద్ధతతో చదవాలన్నారు. బాగా చదువుకుని సమాజంలో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధిలో కీలకమైనది విద్యా, ఆరోగ్య రంగాలని ఆ రెండు అభివృద్ధి చెందితే గ్రావ ుమంతా అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించి ఆయా గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పంచాయతీల ద్వారా గ్రామ ప్రజలకు మంచి సేవలు అందించాలన్నారు. గ్రామాభివృద్ధికి తమ పూర్తి సహకారం అందిస్తామని, ఏ సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు.



ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ.. పార్టీలతో ప్రమేయం లేకుండా అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలన్నారు. సర్పంచులు సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. సిర్గాపూర్ పరిధిలో ఉన్న తాండాలన్నింటికీ బీటీ రోడ్స్ వేయాలని, మనూరు, సిర్గాపూర్ నారాయణఖేడ్‌ల్లో ఆధార్ సెంటర్లు అదనంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు.

**ఎన్నికల పకడ్బందీగా నిర్వహించాలి..**

అంతకుముందు పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా నారాయణఖేడ్ సెగ్మెంట్‌కు స్ట్రాంగ్ రూమ్‌లు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాట్ల కోసం నారాయణఖేడ్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కలెక్టర్ పరిశీలించారు. అనం తరం అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజల సమస్యలు పరిష్కరించాలని.. ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, ఇన్కమ్ టాక్స్ జాయింట్ కమిషనర్ సుధాకర్ నాయక్, ఆర్డీఓ వెంకటేష్, మండల తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

**బాలసాధనం హాస్టల్‌లో ఆకస్మిక తనిఖీ..**

నారాయణఖేడ్ నియోజకవర్గంలో పర్యటించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి.. బాలసాధనం హాస్టల్లో ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్‌కు కావాల్సిన వసతులు, బడ్జెట్, తదితరాంశాలపై జిల్లా స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్, చంద్రశేఖర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్డీవో వెంకటేశ్, మండల నాయకులు నేతలు తదితరులు పాల్గొన్నారు.





## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు..

### నలుగురికి రూ.10 వేల జరిమానా

**నవతెలంగాణ-సంగారెడ్డి**

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష, నలుగురికి రూ.10 వేల చొప్పున న్యాయస్థానం జరిమానా విధించిందని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన ఐదు మందికి (ఒక్కరికి 5 రోజుల జైలు, నలుగురికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున) జరిమానా విధిస్తూ.. గౌరవ మార్నింగ్ కోర్ట్ మెజిస్ట్రేట్ తేజస్వి, ఎక్సైజ్ కోర్ట్ మెజిస్ట్రేట్ తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. తాగి వాహనాలు నడపడం వల్లనే అధిక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దు అన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పీఎం 'పరీక్షా పే చర్చ' లో సెయింట్ ఆన్స్ విద్యార్థిని



**నవతెలంగాణ-సంగారెడ్డి**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహించిన 'పరీక్షా పే చర్చ' లో సెయింట్ ఆన్స్ స్కూల్, సంగారెడ్డి విద్యార్థిని షాదాన్ సదాఫ్ పాల్గొన్నది. 'సంపన్న భారతదేశం కోసం ఐదు ప్రతిజ్ఞలు' అనే కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా నుంచి షాదాన్ సదాఫ్ మాత్రమే ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భారతదేశం అభివృద్ధి చెందిన, సమర్థవంత దేశంగా రూపొందాలంటే దేశం యొక్క లక్ష్యాలను యువత వ్యక్తిగత లక్ష్యాలతో అనుసంధానిస్తూ యువతరంలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలనే ఉద్దేశ్యంతో 'పరీక్షా పే చర్చ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోషాదాన్ సదాఫ్ పాల్గొని పరీక్షలపై ఉన్న సందేహాలను నివృత్తి చేసుకుని ఉజ్వల భవిష్యత్తు కొరకు తనవంతు కృషి చేసింది. కాగా విద్యార్థిని షాదాన్ సదాఫ్‌ను సెయింట్ ఆన్స్ పాఠశాల కరస్పాండెంట్ కే. అంథోనిరెడ్డి బుధవారం సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్య అనేది భవిష్యత్తు, వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని.. దానికి చక్కటి ఉదాహరణ పాదన్ సదాఫ్ అని అన్నారు. యువత రంలోని శక్తి, విశ్వాసం, నైపుణ్యాలను ప్రదర్శించినందులకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో అభినందన పత్రం పొందినందుకు మెచ్చుకున్నారు. విద్యార్థిని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు పాఠశాల కరస్పాండెంట్ కే. అంథోనీరెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## మహనీయుల జీవితాలు స్ఫూర్తిదాయకం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటేల్‌గూడలో చత్రపతి శివాజీ మహారాజ్, తెలంగాణ తల్లి, స్వామి వివేకానంద విగ్రహాల ఆవిష్కరణ



**నవతెలంగాణ-అమీన్‌పూర్**

మహనీయుల జీవితాలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మండల పరిధిలోని పటేల్‌గూడలో ఏర్పాటుచేసిన తెలంగాణ తల్లి విగ్రహం, స్వామి వివేకానంద, చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పూర్తి పారదర్శకతతో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడ ుతున్నామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున మహనీయుల విగ్రహాలను సొంత నిధులతో ఏర్పాటు చేశామన్నారు. మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని యువతకు సూచించారు. పటేల్ గూడా గ్రామ వ్యాప్తంగా మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడం పట్ల గ్రామపంచాయతీ పాలకవర్గానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీ దేవానందం, జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, సర్పంచ్ నితీషా శ్రీకాంత్, గ్రామ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాజు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులకు రక్షణ కల్పించండి



**నవతెలంగాణ-సంగారెడ్డి**

మహిళా డిగ్రీ కళాశాల ఆవరణంలో ఉన్న హాస్టల్ విద్యార్థులకు రక్షణ కల్పించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో ఏవో పరమేశంకి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లా డుతూ.. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న మహిళా డిగ్రీ కళాశాల ప్రహరీని.. బయటి వ్యక్తులు పగలగొట్టి రాత్రి సమ యంలో కళాశాల ఆవరణంలోకి వెళ్తున్నారని.. దాంతో హాస్టల్ విద్యార్థులు భయాందోళనలకు గురవుతున్నారన్నారు.కళాశాలలో మహిళా హాస్టల్ ఉన్నదని.. అలా రావొద్దంటూ విద్యార్థులు అడిగితే వారితో ఆకతాయిలు దురుసుగా ప్రవర్తించారన్నారు. అంతేకాకుండా కళాశాల బాత్రూమ్స్, డోర్స్ పగలగొడుతున్నారన్నారు. ఒక రోజు సెలవు ఉంటే కళాశాలను ఆగ మాగం చేస్తున్నారని ఆరోపించారు. కళాశాలకు రక్షణ కరువైందని.. మధ్యాహ్నం సమయంలో కూడా బయట వ్యక్తులు కళాశాల ఆవరణంలో నుంచే తిరుగుతున్నారన్నారు. గతంలో కొంతమంది వ్యక్తులను పట్టుకొని పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి..కూలిపోయిన ప్రహరీని నిర్మించాలన్నారు. హాస్టల్ దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఏవో స్పందిస్తూ.. టౌన్ సీఐతో మాట్లాడి రాత్రి వేళలోహాస్టల్ విద్యార్థులకు రక్షణగా పెట్రోలింగ్ చేయాలని చెప్పడంతో.. పోలీస్ అధికారిని రక్షణగా పెడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు రవికిరణ్ గౌడ్, వాణి ఉన్నారు.

## మానసిక ఒత్తిడి లేకుండా చదువుల్లో రాణించాలి



**నవతెలంగాణ-సంగారెడ్డి**

మానసిక ఒత్తిడి లేకుండా విద్యార్థులు చదువుల్లో రాణించాలని డాక్టర్ సైకాలజిస్ట్ శరత్ అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో స్థానిక ఉమెన్స్ జూనియర్ కళాశాలలో 'విద్యార్థుల ఆత్మహత్యలు ఇంకా ఎన్నాళ్లు' అనే అంశంపై బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ముఖ్య వక్తగా సైకాలజిస్ట్ శరత్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువును భారంగా కాకుండా ఇష్టంతో చదవాలన్నారు. చదువుతూనే సమాజంలో జరుగుతున్న అక్రమాలను ప్రశ్నించే తత్వంతో ముందుకు వెళ్లాలన్నారు. జీవితంలో ఎదగాలంటే చదువు ఒకటే మార్గం కాదని.. ర్యాంకులు ఒకటే జీవితం కాదన్నారు. ముందుగా లక్ష్యాన్ని ఎంచుకుని ఆ దిశగా వెళ్లాలన్నారు. సమస్యల మీద అధ్యయనం చేయడం లక్ష్యంగా పెట్టుకొని ముందుకు పోవాలి తప్పా.. ఆత్మహత్యలు కారణం కాకూడదన్నారు. జీవి తం ఇంకా ఎంతో అత్యున్నతమైన స్థాయికి ఎదిగేలా.. ఇంకొకరికి ఆదర్శప్రాయంగా నిలవాలన్నారు. పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం.సురేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదవు, ఉద్యోగాలే కాకుండా పోరాటాల వైపు ఆకర్షితులై సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపైఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా నాయకురాలు ప్రశాంత్ కళాశాల ప్రిన్సిపల్ సునీత, పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్య క్షులు సందీప్, జిల్లా నాయకులు అర్జున్, డివిజన్ నాయకు లు సిద్దేశ్వర్, సమీ, ఆకాష్, రిజ్వాన్, శ్రీనిధి, వందన, మల్లేశ్వరి, శైలజ,శివ, ప్రవీణ్ దుర్గప్రసాద్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టెస్ట్



**నవతెలంగాణ-కంది**

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌ను జడ్పీహెచ్ఎస్ చేర్యాల పాఠశాలలో బుధవారం నిర్వహించారు. పాఠశాల స్థాయిలో విజేతలుగా నిలిచిన మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు ఈ మండల స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. ఈ టెస్ట్‌లో ప్రయివేటు ఇంగ్లీష్ మీడియం విభాగం నుంచి కొత్వాల్ హై స్కూల్ విద్యార్థులు సింధూజ, అల్ఫియ నాజ్‌లు ప్రథమ స్థానం సాధించి.. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జెడ్పీహెచ్ఎస్ చేర్యాల విద్యార్థులు పూజిత, అభినయ, అల్ఫియ సుల్తానలు ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక సభ్యులు మాట్లాడుతూ.. మూఢ నమ్మకాలు నిర్మూలించి.. శాస్త్రీయ సమాజ నిర్మాణమే ధ్యేయంగా జన విజ్ఞాన వేదిక పని చేస్తున్నదన్నారు. ఆ దిశగానే అనేక కార్యక్రమాలు చేస్తున్నదన్నారు. అందులో భాగంగానే విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించుటకు గత 20 ఏండ్లుగా చెకుముకి పోటీలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కంది మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు ఫిబ్రవరి 3న సంగారెడ్డి జిల్లా పరిషత్ మీటింగ్ హాల్‌లో జరిగే జిల్లా స్థాయి చెకుముకి పోటీల్లో పాల్గొంటారని మండల కన్వీనర్ సోమ శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్, శుకుర్, రీన తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు అడిగితే బెదిరింపులు



**నవతెలంగాణ-సంగారెడ్డి**

పెండింగ్‌లో ఉన్న 2 నెలల వేతనాలు ఇవ్వాలని కార్మికులు అడిగితే మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ విజయబాబు బెదిరింపులకు పాల్పడుతున్నాడని.. కార్మికుల కడుపు కొడుతున్న సదరు అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.యాదగిరి డిమాండ్ చేశారు. స్థానిక సుందరయ్య భవన్‌లో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి పేరుకే జిల్లా కేంద్రం తప్పా మున్సిపల్ కార్మికులకు మాత్రం వేతనాలు ఇవ్వడం లేదన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మున్సిపల్ కార్మికులు ఎలక్షన్ బాక్సుల కోసం 19 రోజులు పనిచేశారని.. వారికి రోజుకు రూ.300 చొప్పున ప్రభుత్వం డబ్బులు ఇస్తుందని, కానీ ఇక్కడ మున్సిపల్ అధికారులు మాత్రం కార్మికులకు రూ.250 ఇచ్చి చేతులు దులుపుకున్నదని మండిపడ్డారు. ఇదేంటని ప్రశ్నిస్తే మీ ఉద్యోగాలు తొలగిస్తానని సానిటరీ ఇన్‌స్పెక్టర్ విజయబాబు కార్మికులను బెదిరిస్తున్నాడన్నారు. ఇలాంటి అధికారులను ఉద్యోగాల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. రెండు నెలల నుంచి వేతనాలు రాక కార్మికులు అనేక ఇబ్బందులు పడుతుంటే.. చేసిన పనికి కూడా డబ్బులు సరిగా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి.. అలాంటి అధికారులను ఉద్యోగాల నుంచి తొలగించాలన్నారు. ఒక్కో కార్మికుడి దగ్గర తీసుకున్న రూ.1700, పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే కార్మికులకు ఇవ్వాలన్నారు. లేని యెడల విధులు బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శ్రీనివాస్ గౌడ్, పెంటయ్య, మహేష్, రాజు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలు సామాజిక సేవకు కదలాలి



**నవతెలంగాణ-జిన్నారం**

పరిశ్రమలు సామాజిక సేవ కోసం ముందుకు కదలాలని జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్ అన్నారు. న్యూలాండ్ పరిశ్రమ వర్గాలు జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సీఎస్ఆర్ నిధుల కింద ఫర్నిచర్, వాటర్ ఫిల్టర్, పల్స్ మిషన్, ప్రింటర్ తదితరాలను ఎంపీపీ రవీందర్ గౌడ్ నేతృత్వంలో బుధవారం అందజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కోమల్ తారక్ ఆధ్వర్యంలో ఏర్పాటైన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ.. న్యూ లాండ్ పరిశ్రమ వర్గాలను అభినందించారు. గ్రామాల అభివృద్ధికి న్యూ ల్యాండ్ పరిశ్రమతో పాటుగా అన్ని పరిశ్రమలు స్వచ్ఛందంగా స్పందించాలని కోరారు. న్యూ ల్యాండ్ పరిశ్రమ ప్రతినిధులు మాట్లాడుతూ.. పాఠశాలలు, ఆసుపత్రులు, విద్యార్థులు, గ్రామాల అభివృద్ధికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కోమల్ తారక్ బృందం, నాయకులు పరిశ్రమ ప్రతినిధులను ఎంపీపీని పలువురు సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యూ లాండ్ పరిశ్రమ ప్రతినిధులు హేమచంద్ర, డీవీ రెడ్డి, సిహెచ్ రవి,శ్రీ హర్ష, రామకృష్ణ, జిన్నారం ఎంపీటీసీ కోరబోయిన లావణ్య నరేష్, జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ బాల్ రాజ్, శివతేజ వార్డ్ సభ్యులు నవ్య మహేందర్ గౌడ్, గోకర్ శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడో రోజు తిరుమలకు పాదయాత్ర



**నవతెలంగాణ-ఐడీఏబొల్లారం**

బొల్లారం మున్సిపాల్టీ నుంచి కాటారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో 11 మంది బృందం తిరుమల తిరుపతికి పాదయాత్రగా బయల్దేరిన విషయం విధితమే. అయితే వారిని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, కౌన్సిలర్ చంద్రారెడ్డి బుధవారం కర్నూల్ జిల్లా ఓర్వకల్ దగ్గర కలుసుకుని వారికి పండ్లు ఇచ్చి శాలువాలతో సత్కరించారు. పాదయాత్ర సజావుగా జరగాలని మనసారా కోరుకుంటున్నట్ట తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి, సంపత్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.



## గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంలో పిచ్చి మొక్కలు తొలగించాలి

**నవతెలంగాణ-జోగిపేట**

జోగిపేట గ్రీన్ ఫీల్డ్ స్టేడియం గ్రౌండ్‌లో పెరిగిన పిచ్చి మొక్కలను మున్సిపల్ కమిషనర్, సిబ్బంది తక్షణమే స్పందించి తొలగించాలని అందోల్ జోగిపేట మున్సిపల్ 17వ వార్డ్ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు కోరారు. గ్రౌండ్‌లో పెరిగిన పిచ్చి మొక్కలను బుధవారం ఉదయం ఆయన పరిశీలించారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం చాలామంది గ్రౌండ్లో క్రీడాకారులు, వాకింగ్, వ్యాయామాలు, చేస్తుంటారన్నారు. సింథటిక్ వాకింగ్ ట్రాక్ పక్కన పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో వాకింగ్, వ్యాయామాలు చేసేందుకు వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పిచ్చి మొక్కలతో దోమలు పెరగడంతో చుట్టుపక్కల ఉన్న ఇళ్లలో ప్రజలు కూడా అనారోగ్యం పాలవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో పాలకవర్గం కూడా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ కమిషనర్, సిబ్బంది తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కూడా గ్రౌండ్‌ను పరిశీలించినట్టు గుర్తు చేశారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు 25 మంది ఎంపిక

**మెదక్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి మధుసూదన్**



**నవతెలంగాణ-మెదక్ :** జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మెదక్ జిల్లాకు చెందిన 25 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైనట్లు మెదక్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి మధుసూదన్ తెలిపారు. బుధవారం మెదక్ ఇందిరాగాంధీ స్టేడియంలో ఉదయం 9 గంటలకు 9వ తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ అండర్ 8, 10, 12,14 బాయ్స్ అండ్ గర్ల్స్ జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. సుమారుగా 280 బాలబాలికలు పాల్గొనగా రన్స్, త్రో, జమ్స్ విభాగాల్లో ఎంపికలు జరిగాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 25 మంది క్రీడాకారులను ఎంపిక చేయగా, ఫిబ్రవరిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మెదక్ జిల్లా తరఫున పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి రాజేందర్, కోచ్ పృధ్వి, సుమన్, పీఈటీలు చంటి మమత క్రీడాకారులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మను దర్శించుకున్న నీలం మధు

**నవతెలంగాణ-నర్సాపూర్**



నర్సాపూర్ పట్టణంలోని శీతల మాత శ్రీ నల్ల పోచమ్మ తల్లిని ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు నీలం మధు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. శీతల మాత శ్రీ నల్ల పోచమ్మ తల్లి 8 వార్షికోత్సవ జాతర ఉత్సవాలో భాగంగా బుధవారం శీతల మాత శ్రీ నల్లపోచమ్మ తల్లిని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్ల పోచమ్మ తల్లి దీవెనలతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. అంతకుముందు నీలం మధును ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు రమణ రావు, జగదీష్, ఆశన్న గారి శ్రీశైలం యాదవ్, సూరారం నరసింహులు, రమేష్ యాదవ్, నాగేష్, దశరథ, బాలరాజ్, ప్రవీణ్, శ్రీకాంత్, గోవర్ధన్ రెడ్డిలు ఉన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

- కరపత్రాలను విడుదల చేసిన సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజు, ఉపాధ్యక్షులు కదారి నాగరాజు



**నవతెలంగాణ-మెదక్**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి.బసవరాజు కోరారు. మెదక్ పట్టణంలో దేశవ్యాప్త సమ్మె-గ్రామీణ బంద్‌కు సంబంధించిన కరపత్రాన్ని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థల్లో భాగమైన మున్సిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్ల అభివృద్ధికి బడ్జెట్ పెంచాలన్నారు. కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ విధానం రద్దు చేయాలన్నారు. మున్సిపల్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరుతూ జాతీయ సమ్మెలో భాగస్వామ్యం అవుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ కార్మికులందరికీ ప్రాధాన్యతనిచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలన్నారు. పార్టీలో కార్మికుల పిల్లలకు ప్రత్యేక స్కాలర్ షిప్‌లు, చదువులకు ప్రోత్సాహం కల్పించాలన్నారు. ఆదివారాలు, పండుగ సెలవులు, ఎనిమిది గంటల పని దినాన్ని మాత్రమే అమలు చేసి, వాటర్ వర్క్ కార్మికులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల్లో మరణించిన కార్మికులకు రూ.25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు. పారిశుద్ధ సేవలో ప్రైవేటు చర్యలను ఉపసంహరించుకోవాలన్నారు. రాంకీ, తదితర ప్రైవేట్ కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణ మున్సిపల్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-నర్సాపూర్**

ఫిబ్రవరి 16న నిర్వహించ తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కదారి నాగరాజు కోరారు. బుధవారం దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ పట్టణంలోని సీఐటీయూ కార్యాలయం వద్ద కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కదారి నాగరాజు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ దేశాన్ని లూటీ చేస్తున్నారన్నారు. అనేక కార్మిక సంఘాల పోరాట ఫలితంగా వచ్చిన కార్మిక చట్టాలు తొలగిస్తూ లేబర్ కోడ్‌లు తీసుకొచ్చి కార్మిక వర్గానికి తీవ్ర నష్టం చేస్తుందన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో రైతు వ్యతిరేక చట్టాలకోసం రైతులు ప్రాణాలు అర్పిస్తే అప్పుడు రైతు పోరాటానికి తలొగ్గి కేంద్రం రైతు వ్యతిరేక చట్టాలు రద్దు చేశారన్నారు. బీజేపీ ప్రభుత్వం అధని, అంబానీ కోసమే పనిచేస్తున్నారు తప్ప దేశ ప్రజల కోసం ఏ ఒక్కరోజు పాలన జరగలేదని మండిపడ్డారు. ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్, దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బంద్, సమ్మెలో రైతులు, ప్రజలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సురేష్, శ్రీనివాస్, నర్సింలు, చంద్రయ్య, రమేష్, కృష్ణ పాల్గొన్నారు.



## నందిగామలో ఆత్మీయ సన్మానం

**నవతెలంగాణ-నిజాంపేట**



మండల పరిధిలోని నందిగామ గ్రామపంచాయతీ పాలకవర్గానికి పంచాయతీ కార్యదర్శి హరీష్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ ప్రీతి రాజగోపాల్ దంపతులను ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు శాలువా కప్పి సన్మానించారు. ఎంపీటీసీ లద్ద సురేష్‌ను శాలువాతో సన్మానించారు. గ్రామ మాజీ సర్పంచులను, పారిశుద్ధ కార్మికులను శాలువాలు కప్పి సన్మానించారు. కో ఆప్షన్ సభ్యులు నరసింహారెడ్డిని కూడా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రీతి మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలో నందిగామ గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లామన్నారు. తనకు సహకరించిన వార్డు సభ్యులకు, అధికారులకు, గ్రామస్తులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. నందిగామ గ్రామానికి వైకుంఠ రథం, ఫ్రీజర్, దాతల ద్వారా సమకూర్చడం జరిగిందన్నారు. మాజీ సర్పంచ్ ఆకుల బాలయ్య మాట్లాడుతూ నందిగామ గ్రామం మాత్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. తమ గ్రామంలో అందరం కలిసికట్టుగా గ్రామాభివృద్ధి కోసం పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లద్ద సురేష్, గ్రామ కార్యదర్శి మహమ్మద్ అరిఫ్ హుస్సేన్, ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, ఉప సర్పంచ్ రాజ్యం, కోఆప్షన్ సభ్యుడు నరసింహారెడ్డి, గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు రాజగోపాల్, మాజీ సర్పంచ్ బ్రహ్మచారి, లద్ద నర్సింలు, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులను ఘనంగా సన్మానించిన సర్పంచ్

**నవతెలంగాణ-పెద్దశంకరంపేట**



సర్పంచ్, వార్డు సభ్యుల పదవీకాలం ముగిసినందున పెద్దశంకరంపేట గ్రామపంచాయతీలో బుధవారం సర్పంచ్ అలుగుల సత్యనారాయణ వార్డు సభ్యులను, పంచాయతీ సిబ్బంది కి శాలువాతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పదవీకాలంలో పెద్దశంకరంపేట అభివృద్ధికి సహకరించిన వార్డు సభ్యులకు, గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వీణ సుభాష్ గౌడ్, ఉప సర్పంచ్ దశరథ్, ఈవో వెంకట రాములు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేసిన సర్పంచులు

**ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి**

**నవతెలంగాణ-హవేలి ఘనపూర్**



గ్రామాల సమగ్ర అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన సర్పంచులు అభినందనీయులని ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి కొనియాడారు. ఎంపీపీ శేరి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన హవేలి ఘనపూర్ మండల సర్పంచుల వీడ్కోలు ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో రూపు దిద్దిన అనేక పథకాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చే ప్రయత్నంలో సఫలీకృతులైన సర్పంచులు ప్రజల మన్ననలు పొందాలన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా గ్రామస్థాయిలో వైకుంఠధామాలు, డంపు యార్డులు, రోజువారిగా చెత్త సేకరణ, ఇంటింటికి భగీరథ నీరు లాంటి కార్యక్రమాల ద్వారా సర్పంచులు ప్రజల ఆదరాభిమానాలు సంపాదించుకున్నారన్నారు. మండలంలో రాజకీయాలకతీతంగా సర్పంచులందరూ ఏకతాటిపై అన్నదమ్ముల వలే ఉండడం ఆనందదాయకమన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే ఒరవడిని కొనసాగించి గ్రామంలో కక్షలు, కార్పన్యాలు లేకుండా చూడాలని సూచించారు. హవేలీ ఘనపూర్ మండలాన్ని జిల్లాలోనే మోడల్‌గా తీర్చిదిద్దడానికి సమిష్టిగా కృషి చేద్దామన్నారు. మండల పరిషత్ అధ్యక్షులు శేరి నారాయణరెడ్డి మాట్లాడుతూ సర్పంచులు తమ పదవీకాలంలో తనకు అన్ని విధాలుగా సహకరించారన్నారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు తనను పెద్దన్నగా గౌరవించి, ఆదరించడం ఎప్పుడు మర్చిపోనన్నారు. పదవులు శాశ్వతం కాదని తాము కలిసి నడిచిన మధురమైన క్షణాలు జీవితకాలం జ్ఞాపకం ఉంటాయన్నారు. మండలంలోని సర్పంచులను ఎమ్మెల్సీ శేరి, ఎంపీపీ శేరి నారాయణరెడ్డిలు శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, జడ్పీటీసీ సుజాత శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు నోముల సవితా శ్రీకాంత్, దేవ గౌడ్, మహిపాల్ రెడ్డి, మూడవత్ తారిజమ్లానాయక్, యామిరెడ్డి,గాండ్ల సుభాష్,సరిత సాయగౌడ్, మన్నె లక్ష్మీనారాయణ, సౌందర్య వినోద్ కుమార్, కిష్టారెడ్డిగారి రాజేందర్ రెడ్డి, మూడబోయిన అనురాధ కృష్ణ, లంబాడి లడికి, తోనిగండ్ల శీను, జంగారి లక్ష్మి, సాప భాగ్యలక్ష్మి శ్రీనివాస్, కీసరి పద్మ, మామిళ్ల సిద్ధవ్వ, నార్ల సంధ్యారాణి సాయిలు, కేతావత్ రమేష్, సాధుల శ్వేత, మూడ పెంలి, మూడవత్ యశోద, నిజ్జని లింగం, కాట్రోత్ రేణుక, బోయిని శివమ్మ మంద శ్రీహరి, కాట్రోత్ కిషన్. ఎంపీటీసీలు కసిరెడ్డి మాణిక్య రెడ్డి, గజ్జల జ్యోతి ప్రవీణ్ కుమార్, చిట్యాల అర్చన శ్రీనివాస్, ధరావత్ మంగ్య, బుచ్చన్న గారి స్వప్న దుర్గారావు, బొజ్జన్నగారి జ్యోతి సిద్ధి రెడ్డి, మాడబోయిన రాజయ్య, మెగావత్ కృష్ణవేణి, కామారెడ్డి డీఎల్ పీవో సాయిబాబా, ఎంపీడీఓ శ్రీరామ్, ఎంపీఓ ప్రవీణ్, ఏఈ సల్మాన్, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభం పట్ల హర్షం

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్కర్ శ్రీనివాస్**

**నవతెలంగాణ- హవేలీ ఘనపూర్**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజాం షుగర్ ఫ్యాక్టరి పునః ప్రారంభం కోసం అధ్యయన కమిటీ వేయడం పట్ల హవేలీ ఘనాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ మెదక్‌లో నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభం కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. గత కొంతకాలంగా గత ప్రభుత్వంలో మూసి వేయడం ద్వారా ఎంతో మంది కార్మికులు, చెరుకు రైతులు గతంలో ఆందోళన చేశారని గుర్తు చేశారు. నిజాం చెక్కర కర్మగారాన్ని పునః ప్రారంభించడానికి కమిటీ వేయడాన్ని మెదక్ చుట్టుపక్కల ప్రాంతాల్లో రైతులకు శుభసూకమన్నారు. పరిశ్రమను అందుబాటులోకి తేవడం ద్వారా చెరుకు రైతులను పూర్వ వైభవం తేవడమేనన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, మల్లారెడ్డి, యాద గౌడ్, సతీష్, వెంకటరెడ్డి, సిద్ధి రెడ్డి, సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**సర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

**నవతెలంగాణ-వెల్దుర్తి**



కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ఆడబిడ్డలు కన్న తల్లిదండ్రులకు ఓ వరం లాంటిదని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులు 42 మందికి ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, జెడ్పిటిసి రమేష్ గౌడ్ తహసీల్దార్ తులసిరామ్‌లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయాల్సి ఉన్నా ఎన్నికల సందర్భంగా ఆలస్యమైందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. అందులో భాగంగానే కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం ఇస్తామన్నారని, అది తొందరలోనే అమలు చేసి ఆడపిల్లలు కలిగిన నిరుపేద మహిళలను ఆదుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులకు సహకరిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను రద్దు చేయకుండా వాటికి తోడుగా మరికొన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అనంతరం ఆరెగూడ గ్రామంలో సిడిఎఫ్ నిధుల కింద పది లక్షలు, ఎస్డిఎఫ్ నిధుల కింద ఐదు లక్షల రూపాయలతో నిర్మిస్తున్న కురుమ సంఘ భవనాలకు శంకుస్థాపన చేశారు. పంతులు పల్లె గ్రామంలో వేసిన సిసి రోడ్డుకు ప్రారంభోత్సవం చేశారు. బస్సాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ముదిరాజ్ సంఘ కమ్యూనిటీ భవనాన్ని వైకుంఠధామాన్ని బసాపూర్ సర్పంచ్ మల్లేశం గౌడ్‌తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ అనంత రెడ్డి, ఎంపీటీసీ మోహన్ రెడ్డి, సర్పంచి భాగ్య లక్ష్మి, ఆర్యగూడెం సర్పంచ్, పాల్వంచ శేఖర్ తహసీల్దార్ తులసిరామ్, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, కోదండ కృష్ణ గౌడ్, పి ఎస్ సి ఎస్ డైరెక్టర్ రమేష్ చందర్ గుప్తా, సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ఘనంగా గద్దర్ జయంతి వేడుకలు

**గద్దర్ ఆశయాలను కొనసాగిద్దాం**

**నవతెలంగాణ -వెల్దుర్తి**



ప్రజా గాయకుడు గద్దర్ జయంతి వేడుకలను మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మాల మానాడు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మాల మహానాడు మండల అధ్యక్షుడు పోతురాజు కుమార్ మాట్లాడారు. గద్దర్ కాలుకు గజ్జ కట్టి ఆటపాటల ద్వారా ప్రజల సమస్యలను పాటల రూపంలో ప్రజా పాలకులకు తెలిసే విధంగా చేశారన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వంతో పోరాటం చేసిన ఏకైక వ్యక్తి అన్నారు. ఆయన ఆశయాలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్ , శేఖర్, అశోక్, రమేష్, అభిలాష్, మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో శివ్వంపేటను అభివృద్ధి చేశారు

**జెడ్పీటీసీ మహేష్ గుప్త సహకారంతోనే అభివృద్ధి సాధ్యం**

**పంచాయతీ పాలకవర్గ సభ్యులను సన్మానం**

**ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

**నవ తెలంగాణ-నర్సాపూర్**





సమిష్టి కృషితోనే శివంపేట గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో ముందు ఉంచారని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త ఆధ్వర్యంలో గ్రామంలో పలు అభివృద్ధి పనులకు బుధవారం ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జెడ్పిటిసి సహకారంతో శివంపేటలో మునుపెన్నడు లేని విధంగా ప్రతి వాడలో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మోడల్ బస్టాండ్, మార్కెట్ యార్డ్, సెంట్రింగ్ లైట్ సిస్టం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు నూతన దుస్తులను అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి జెడ్పి కోఆప్షన్ మెంబర్ మన్సూర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంక రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నర్సింహారెడ్డి, పిట్ల సత్యనారాయణ, ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్ వార్డు సభ్యులు వంజరి కొండల్ పోచా గౌడ్ ముదగల జ్యోతి సింహం కుంట రాజు పంబల సంతోష్, శోభ కృష్ణ కమలయ్యగారు లక్ష్మీనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, మాజీ ఉపసర్పంచ్ బాసంపల్లి రామా గౌడ్ పెద్దగోని హరి శంకర్ గౌడ్ విద్యా కమిటీ చైర్మన్ నర్సింలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**శభాష్ పల్లి గోమారం గ్రామాలలో పలు ప్రారంభోత్సవాలు..**

శివంపేట మండల పరిధిలోని గోమారం, శభాష్ పల్లి గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే వాకిటి సునితా లక్ష్మారెడ్డి ప్రారంభించారు. శభాష్ పల్లిలో అంగన్వాడీ కేంద్రం, సిసి రోడ్డును ప్రారంభోత్సవం చేశారు. గోమారం గ్రామంలో పాలిటెక్నిక్ కళాశాల వసతి గృహం, విద్యార్థులకు భోజనశాల, వంటగది, పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, జడ్పి కోఆప్షన్ మెంబర్ మన్సూర్, గోమారం సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి, వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, ఉప సర్పంచ్ కామిని శ్రీనివాస్, పనగారి వెంకటేష్, కార్మిక విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువెరి వీరేశం, మర్రి మహేందర్ రెడ్డి, గోమారం మహిపాల్ రెడ్డి, గంగిరెడ్డి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అప్ గ్రేడ్ అంగన్వాడీ కేంద్రాల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**నవతెలంగాణ-మెదక్**



మెదక్ జిల్లాలో అప్ గ్రేడ్ అంగన్వాడీ కేంద్రాల్లో పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో అప్‌గ్రేడ్ అంగన్వాడీలో పెండింగ్ లో ఉన్న త్రాగునీరు, వాటర్ ట్యాంక్‌లు, మరుగు దొడ్లు, కుళాయిల ఏర్పాటు పూర్తి చేయాలని అదేశించారు. అసంపూర్తిగా ఉన్న భవనాల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఉన్న అప్ గ్రేడ్ అంగన్వాడీ కేంద్రాల్లో జరిగిన పనులను, పెండింగ్ పనులు ఏ మేరకు జరిగాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టరు రమేష్, జిల్లా అధికారి బ్రహ్మజీ, ఇందిరా, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నల్లపోచమ్మ ఆలయంలో లక్ష పుష్పార్చన

**ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలి**

**రంగంపేట పీఠాధిపతి మాధవనంద సరస్వతి స్వామి**

**అమ్మవారిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్**

**నవ తెలంగాణ-నర్సాపూర్ :** నర్సాపూర్ పట్టణంలోని శీతల మాత శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో బుధవారం రంగంపేట పీఠాధిపతి శ్రీ మాధవ నంద సరస్వతి ఆధ్వర్యంలో లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. శీతల మాత శ్రీ నల్ల పోచమ్మ ఆలయ 8వ వార్షికోత్సవంలో భాగంగా ఆలయాన్ని రంగంపేట పీఠాధిపతి శ్రీ మాధవ నంద సరస్వతి సందర్శించి ఆలయ సన్నిధిలో వేద పండితులు హరిప్రసాద్ శర్మ, హరికృష్ణ శర్మ బృందం ఆధ్వర్యంలో అమ్మవారి నామ స్మరణతో లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ లక్ష పుష్పార్చన కార్యక్రమంలో మాధవనంద స్వామి ప్రజలను ఉద్దేశించి ప్రవచనాలు చేశారు. అన్ని జన్మలకంటే మానవజన్మ ఉత్తమమైన జన్మ అని, ప్రజలంతా భక్తి భావంలో నడిచే దైవభక్తి కలిగి ఉండాలని ఆయన ప్రజలకు సూచించారు. గత జన్మలో చేసుకున్న పుణ్యఫలమే లక్ష పుష్పార్చన కార్యక్రమమని, ఈ లక్ష పుష్పార్చన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో విశిష్టత అని ఆయన గుర్తు చేశారు. అంతకుముందు శీతల మాత శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. రమణారావు, చెవిటి జగదీష్, కొండి దుర్గేష్, గోవర్ధన్ రెడ్డి, దండుదశరథ, చెవిటి బాలరాజ్, చింత కుంట నాగేష్, శ్రీకాంత్, ఆశన్న గారి శ్రీశైలం యాదవ్, కొండి నాగభూషణం భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం



**నవతెలంగాణ-చిన్నశంకరంపేట :** మండల పరిధిలోని బాగీర్తిపల్లిలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. బుధవారం గ్రామ సర్పంచ్ సూళ్ల దయానంద్ యాదవ్, సూరారం ఎంపీటీసీ అనురాధ పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద అంచనా వ్యయం రూ. 20 లక్షలు వెచ్చించి గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఐదు సంవత్సరాల నుంచి గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవా కార్యక్రమాలు, అభివృద్ధిలో ప్రజలతో మమేకమయ్యామన్నారు. కోటి రూపాయల వరకు ఖర్చు చేసి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు సిసి రోడ్ల నిర్మాణం, మురికి కాలువల నిర్మాణం చేపట్టామని తెలిపారు. గ్రామ ప్రజలతో పాటు పాలకవర్గం సహకరించిందని పేర్కొన్నారు. తన సొంత డబ్బులతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. చేసిన పనులకు బిల్లులను సకాలంలో చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకున్న పాలక పక్షానికి గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పట్లోరి రాజు, సూరారం గ్రామ మాజీ సర్పంచ్ చిలుక నాగరాజు. బీజేపీ జిల్లా నాయకులు మల్లారెడ్డి, చందంపేట పిఏ సిఎస్ చైర్మన్ సత్యనారాయణ, మిర్జాపల్లి సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో సామాజిక ప్రజాదర్బార్



**నవతెలంగాణ-చిన్న శంకరంపేట :** మండల కేంద్రంలో సోషల్ ఆడిట్ ప్రజా దర్బార్ బుధవారం జిల్లా అధికారులు నిర్వహించారు. సోషల్ ఆడిట్ ప్రజదర్బార్‌లో భాగంగా 13వ విడత 2022 నుంచి 2023 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి పనులకు మండలంలోని 29 గ్రామాలలో ఇటీవల సామాజిక తనిఖీ బృందాలచే సామాజిక తనిఖీలు నిర్వహించారు. అందులో భాగంగా రూ. 6.50 కోట్లతో పనులు చేపట్టారని గుర్తించారు. ఆడిట్‌లో గుర్తించిన రికవరి రూ.1,10,020లు, కాగా పెనాల్టీ రూ.1500 విధించారు. పీడి శ్రీనివాస్, అడిషనల్ పీడి వి, రోజ, హెచ్ఆర్ మేనేజర్ రాజేందర్ రెడ్డి, రమాకాంత్, ప్లాంటేషన్ మేనేజర్ శ్రవణ్, దేవేందర్, ఎంపీడీవో ప్రవీణ్, ఏపీవో వెంకట సాయి గౌడ్, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.

## మంత్రిని కలిసిన వ్యవసాయ అధికారుల సంఘం నాయకులు

**నవతెలంగాణ-సంగారెడ్డి**



వ్యవసాయ అధికారుల సంఘం డైరీ క్యాలెండర్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు నిరంతరం రైతులకు అందుబాటులో ఉంటున్నట్లు వివరించారు. అధికారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ అధికార సంఘం చైర్మన్ బి. కృపాకర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు డి.వైద్యనాథ్, ప్రధాన కార్యదర్శి జి. కృపాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవం

**నవతెలంగాణ-నిజాంపేట**



మండల పరిధిలోని జెడ్చెరువు గ్రామపంచాయతీ భవనాన్ని బంజారా కుల పెద్దమనిషి సంగ్యా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ బీఆర్ఎస్ ప్రభుత్వం జడ్చెరువు గ్రామ పంచాయతీకి రూ.20 లక్షలు మంజూరు చేశారు. ఆ నిధులతో మండలంలో ఎక్కడా లేనివిధంగా గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించామన్నారు. గత ప్రభుత్వం తాండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో భాగంగానే గ్రామపంచాయతీ భవనం నిర్మించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంగ్య బాల్య, జగన్, రవి, రాజు, టోపియా, వార్డు మెంబర్ లక్ష్మి లక్కీ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ

**నవతెలంగాణ-నిజాంపేట**



మండల పరిధిలోని నందిగామ గ్రామంలో బుధవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని సర్పంచ్ లద్ద ప్రీతి రాజగోపాల్ నిజాంపేట ఎంపీపీ సిద్ధరాములతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో రోజుల నుంచి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అనుకున్నాం కానీ వీలు కాలేదని ఇప్పుడు వీలైందన్నారు. దేశ ఉప ప్రధానిగా పదవీ బాధ్యతలు చేపట్టిన మహనీయుని విగ్రహం ఆవిష్కరించడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. సంఘసంస్కర్తగా రాజకీయ ఉద్దండుడిగా, బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. దళితుల ఆరాధ్య దైవమైన బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లద్ద సురేష్, ఉప సర్పంచ్ గెల్లు రాజ్యం, వార్డు మెంబర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శి ఆరిఫ్ హుస్సేన్ పాల్గొన్నారు.

## పాలకవర్గానికి వీడ్కోలు



**నవతెలంగాణ-అక్కన్నపేట**

అక్కన్నపేట మండలంలోని కేశవాపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గానికి బుధవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గ్రామ సర్పంచ్ బొమ్మగాని రాజేశంను, ఎంపీటీసీ గంగాధరి సుగుణ రాజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొమ్మగాని రాజేశం మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో అన్ని విధాల గ్రామాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. 60లక్షల వరకు సిసి రోడ్ల నిర్మాణం, పల్లె ప్రకృతి వనంతో పాటు పలు అభివృద్ధి పనులు పాలకవర్గ సభ్యుల నిర్ణయం మేరకు పనులు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుమలత ,పాలకవర్గ సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## గ్రామ పంచాయతీ పాలక వర్గానికి సన్మానం



**నవతెలంగాణ-తొగుట**

గ్రామ పంచాయతీ పాలక వర్గానికి సన్మానించమని పంచాయతీ కార్యదర్శి నర్సింగరావు అన్నారు. బుధవారం మండలంలోని తుక్కాపూర్ గ్రామ పంచాయతీ పాల్గవర్గం ఐదు సంవత్సరాలు పూర్త యిన సందర్భంగా సర్పంచ్ చిక్కుడు చంద్రం, వార్డు సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేశారని తెలిపారు. 5 సంవత్సరాలు గ్రామంలో వివిధ రకాల అభివృద్ధి పనులు చేసి, ప్రజలకు సేవలు అందించడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిక్కుడు చంద్రం, ఉప సర్పంచ్, లింగాల లలిత స్వామి, వార్డు సభ్యులు బోయిని మురళి, చెరుకు రేణుక లక్ష్మారెడ్డి, బోయిని బాలరాజు, మంతూర్ లక్ష్మి, సయ్యద్ జలీల్, కారోబార్ యాదగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ దూలం యాదగిరి గౌడ్, మాస్టీ యాదగిరి పాలకవర్గ సిబ్బం ది లింగాల సాయిలు, లింగాల స్వామి, లింగాల కనకవ్వ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్



సూర్య ప్రకాశ్, డిఐఈఓ

**నవతెలంగాణ-సిద్దిపేట**

ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఫిబ్రవరి 1వ తేది నుంచి 15వ తేది వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. ఈ పరీక్షలు మూడు విడతలుగా జరుగుతాయని అధికారులు తెలిపారు. సిద్దిపేట జిల్లాలో సైన్స్ గ్రూపులకు సంబంధించిన ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 2,242 మంది, ఒకేషనల్ కోర్సులకు సంబంధించి మొదటి సంవత్సరంలో 8,476 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో 7,411 మంది విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలు రాయనున్నారు. ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ కోసం జనరల్, ఒకేషనల్ గ్రూపులకు కలిపి 63 కేంద్రాలు ఎంపిక చేశారు. ప్రాక్టికల్ పరీక్షలను ఇంటర్మీడియట్ బోర్డు ఎంపిక చేసిన విడతల వారీగా పరీక్షలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. ప్రథమ సంవత్సరం పరీక్షలు ఉదయం షిఫ్టులో, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం షిఫ్టులో నిర్వహించనున్నారు. ఉదయం షిఫ్ట్‌లో 9 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం షిఫ్ట్‌లో 2 గంటల నుంచి 5 గంటల వరకు జరగనుంది. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు కనీసం అరగంట ముందుగా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు.

### 16న ఇంగ్లీష్ ప్రాక్టికల్స్

మొదటి సంవత్సరం విద్యార్థులకు కొత్తగా ప్రవేశపెట్టిన ఇంగ్లీషు సబ్జెక్టుకు సంబంధించి ప్రాక్టికల్ పరీక్షను ఫిబ్రవరి 16న నిర్వహించనున్నారు. ఇంగ్లీషు ప్రాక్టికల్ పరీక్ష ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించనున్నారు.

### ప్రాక్టికల్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నేటి నుంచి జరగనున్న ప్రాక్టికల్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశాము. విద్యార్థులు పరీక్షా సమయానికి అరగంట ముందే పరీక్ష సెంటర్‌కు చేరుకోవాలి. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడానికి ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ కోసం జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా గల హైపవర్ కమిటీని ఇంటర్మీడియట్ బోర్డు నియమించింది. ఈ కమిటీలో జిల్లా పోలీస్ కమిషనర్, ఇంటర్మీడియట్ ఆర్‌జేడీ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సభ్యులుగా ఉంటారు. డీఈసీ మెంబర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేశాం. ప్రాక్టికల్ పరీక్షల కోసం ఎంపిక చేసిన కేంద్రాల వారీగా డిపార్టుమెంటల్ అధికారులు ఉంటారు. జిల్లాలో ప్రైవేటు కళాశాలలో విద్యార్థులకు హాల్ టికెట్లు జారీ చేసే విషయంలో యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటాము.

## వరిపైరులో జాగ్రతలు తప్పనిసరి

- జిల్లా వ్యవసాయ అధికారి కె.శివప్రసాద్



**నవతెలంగాణ-వర్గల్**

రైతులు వరి నాట్లల్లో వ్యవసాయ అధికారుల సూచనల మేరకు సంరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్ అన్నారు. మండలంలోని తునికి మక్త గ్రామంలో వరి పొలాలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిలో మోగిపురుగు ఎక్కువగా ఆశిస్తుందని, నారుమడిలో ఆశిస్తే మొక్కలు, పిలక దశలో ఆశిస్తే ఇనిన తరువాత తెల్ల కంకులు బయటకు వస్తాయన్నారు. ఆలస్యంగా లేక ముదురు నాటు నాటడం వలన ఇలాంటి పరిస్థితులు రావడం జరుగుతుందని తెలిపారు. రోజుకు 7 గంటలకంటే ఎక్కువ సూర్యరశ్మి, నత్రజని తక్కువగా వాడటం వలన కాండం బలహీనంగా మారుతుందన్నారు. అలాగే క్రాప్ బుకింగ్ కార్యక్రమంలో భాగంగా ఆయన ఆయా గ్రామాల్లో నమోదు చేసిన పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి శేషశయన, ఏఈఓ ధర్మేందర్ ఉన్నారు.

## బీసీలకు రాజకీయంగా తగిన గుర్తింపు ఇవ్వాలి



**నవతెలంగాణ-సిద్దిపేట**

తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలకు రాజకీయంగా తగిన గుర్తింపు ఇవ్వాలని బీసీ సంఘం నాయకులు ప్రశాంత్, నవీన్‌లు రాజకీయ పార్టీలను కోరారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో అన్ని రాజకీయ పార్టీల బీసీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. రానున్న పార్లమెంట్, స్థానిక సంస్థ ఎన్నికలలో, నామినేటెడ్ పదవులలో బీసీ జనాభా ప్రాతిపదికన పదవులను కేటాయించి, తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో సుమారు 80శాతం జనాభా బీసీలే ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఒక్కసారి కూడా బీసీ నాయకుడు కూడా పార్లమెంట్‌కు ఎన్నిక కాకపోవడం బాధాకరమన్నారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మూడు ప్రధాన పార్టీలు కూడా బీసీలకు టికెట్ ఇచ్చి, బీసీల గౌరవాన్ని కాపాడాలని కోరారు. బీసీలకు టికెట్ ఇవ్వకుండా రాజకీయంగా బీసీలను అణిచివేయాలని చూస్తే స్వతంత్ర అభ్యర్థిగా ఒక బీసీ నాయకుడిని ఎన్నికల్లో పోటీలో పెట్టి గెలిపించుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వల్లపు పవన్ కుమార్, సంతోష్ గౌడ్, భార్గవ్ గౌడ్, నిమ్మల అరుణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## సీసీ డ్రైనేజీ పనులు ప్రారంభం



**నవతెలంగాణ-చేర్యాల**

చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు జండా గల్లీలో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను ప్రారంభించారు. పట్టణ ప్రగతి నిధులు రూ. 5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను బుధవారం ఆ వార్డు కౌన్సిలర్ ముస్త్యాల తార యాదగిరితో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కమిషనర్ జి.రాజేంద్ర కుమార్, కౌన్సిలర్లు ఆడెపు నరేందర్, ఉడుముల ఇన్నమ్మ-భాస్కర్ రెడ్డి, తుమ్మలపల్లి లీల సంజీవులు, సందుల సురేష్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న డీఏలను చెల్లించాలి



**నవతెలంగాణ-గజ్వేల్**

ఎస్జీటీల బదిలీలు ప్రమోషన్లు నిర్వహించి పెండింగ్‌లో ఉన్న డీఏలను, బిల్లులను వెంటనే చెల్లించాలని గజ్వేల్ మండల పీఆర్‌టీయూ అధ్యక్షులు ఉడేము వేమారెడ్డి, ప్రధాన కార్యదర్శి తిగుల్ల లింగం గౌడ్ కోరారు. పీఆర్‌టీయూ గజ్వేల్ మండల నూతన సంవత్సర డైరీని పలువురు ఉపాధ్యాయులకు బుధవారం గజ్వేల్ పాఠశాలలో అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏటిఓ హైదర్, ఎస్‌టిఓ మల్లన్న సాగర్ కాలనీ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎండి కరీముద్దీన్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గోపికి 2024 సంవత్సరం డైరీని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.బాలు, చరణ్ స్థానిక పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన



**నవతెలంగాణ-నంగునూరు**

నంగునూరు మండలంలోని రాజగోపాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు బోధించారు. ప్రధానోపాధ్యాయులుగా రంగు స్పందన, ఎంఈఓగా రంగు సౌమ్య, డీఈవో భార్గవి, డిప్యూటీ డీఈవోగా స్వాతి, ఉపాధ్యాయులుగా వర్ష, లహరి, బ్రహ్మచారిలు వ్యవహరించారు. ఉపాధ్యాయులైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకయ్య, ఉపాధ్యాయులు, మురళీకృష్ణ, తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి, మధుకర్, లక్ష్మీ నరసయ్య, లలిత, అనిత, ప్రశాంత, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



**నవతెలంగాణ-చేర్యాల**

చేర్యాల పట్టణంలో గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్నారన్న పక్కా సమాచారంతో బుధవారం ఎక్సైజ్ ఎస్ఐలు టి.వినోద్ కుమార్, పి. సురేష్ తమ సిబ్బందితో దాడులు నిర్వహించారు. బీహార్ రాష్ట్రానికి చెందిన రాకేష్ కుమార్ అనే వ్యక్తి గంజాయి విక్రహిస్తుండగా అతని నుంచి సుమారు 6 కిలోలు 1200 గంజాయి చాక్‌లెట్లను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎక్సైజ్ సీఐ మహేందర్ కుమార్ తెలిపారు. యువకులు, ప్రజలు గంజాయి, గుట్కా, తదితర వ్యసనాలకు బానిస కావద్దని, అపరిచిత వ్యక్తుల నుంచి ఎలాంటి తినుబండారాలను తీసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఫరిద్, రవి, స్వామి, నర్సింహులు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## విప్లవోద్యమాల పేగ బంధమా..

లక్ష్మమ్మ కడుపు పంట వికలన్న
ప్రజా యుద్ధ నౌక మా గద్దర్ అన్న
విప్లవోద్యమాల పేగు బంధమా
ప్రజాస్వామ్య హక్కుల పోరాటమా
పాటకి తన జీవితం అంకితం అంటూ..
ఎర్రని జెండా పాటలకు ఊపిరైనదు
సెలయేరు ఎండిపోయిన నీ గొంతు ఎండలే
తూటాల వర్షం కురిసిన నీ పాట నాపలే
నీ తెల్లని గోసి నల్లని గొంగడి చేసిన
నీ కాలు గజ్జె చేతి కర్ర శోకమేటేనా
డప్పు దరువు మూగబోయే గద్దర్ అన్న లేదని..
ప్రకృతి విలపించే కవి గాయకుడు లేడని..
ప్రజల పక్షమైన పాట అస్తమించిన..
ఉద్యమ సైరన్ గొంతుక మూగబోయిన
అట్టడుగు వర్గాల ప్రజా ఖంఠం
సెలవంటూ పాడెనెక్కి ప్రయాణమైతివా
బుద్ధుడు పూలే అంబేద్కర్ నీ మార్గం
నీలి రంగు ఎరుపు రంగు నీకు మార్గం
పీడితులకు అధికారమే నీ నినాదం
ప్రశ్నించే నీ పాటతో మా ప్రయాణం



– మద్దెల నర్సింలు, బహుజన కవి, గాయకులు

# అరుదైన వ్యాధులకు శస్త్ర చికిత్స

- మెడికే రిచ్ హాస్పిటల్‌లో నలుగురు రోగులకు నాలుగు ఆపరేషన్లు



**నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్**

లక్షల్లో ఒకరికి వచ్చే అరుదైన వ్యాధులకు శస్త్ర చికిత్స ద్వారా నలుగురు రోగులకు 4 అరుదైన శస్త్ర చికిత్సలు నిర్వహించి నయం చేసి రోగులను సాధారణ స్థితికి తీసుకు వచ్చినట్లు సిద్దిపేట మెడికే రిచ్ వైద్యులు తెలిపారు. బుధవారం హాస్పటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్య బృందం మాట్లాడుతూ ఈ 15 రోజులలో నలుగురు రోగులకు నాలుగు రకాల అరుదైన వ్యాధులను గుర్తించి శస్త్ర చికిత్స ద్వారా నయం చేసినట్లు తెలిపారు. ముస్త్యాల గ్రామానికి చెందిన మల్లేశం అనే వ్యక్తికి హార్ట్ బ్లాక్, హార్ట్ ఎటాక్, పక్షవాతం మూడు ఒకేసారి రావడం జరిగిందని తెలిపారు. ఇలా అరుదుగా వస్తుందని వైద్యులు తెలిపారు. దీనితో పేషెంట్ పరిస్థితి పూర్తిగా చేజారిపోయి గుండె వేగం తగ్గడంతో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లగా అక్కడి వైద్యులు పరీక్షించి గాంధీ ఆసుపత్రికి వెళ్లాలని సూచించడంతో రోగి బంధువులు మెడికే రిచ్ ఆసుపత్రికి తీసుకు వచ్చారని తెలిపారు. ఇక్కడ శస్త్ర చికిత్స నిర్వహించి పూర్తిగా నయం చేసినట్లు తెలిపారు. సిద్దిపేటకు చెందిన మనీషా అనే మహిళ లక్షల్లో ఒకరికి వచ్చే అరుదైన ప్లీహం వ్యాధితో బాధపడుతుండగా అట్టి వ్యాధిని స్కానింగ్ ద్వారా గుర్తించి శస్త్ర చికిత్స నిర్వహించి పూర్తిగా నయం చేసినట్లు వైద్యులు తెలిపారు. గంభీర్‌పూర్‌కు చెందిన రాజేందర్ అనే వ్యక్తికి మోషన్, వామిటింగ్స్, జ్వరం మూడు ఒకేసారి వచ్చి అరుదుగా ఎవరికీ జరగని క్రియాటినైన్ 13 % పెరగడంతో కిడ్నీలు వాపు వచ్చి పూర్తిగా పాడైపోయే దశలో చికిత్స నిర్వహించి నయం చేసినట్లు తెలిపారు. గోనెపల్లి గ్రామానికి చెందిన లింగాచారి అనే వ్యక్తికి తొంటి, నడుము నొప్పి రావడంతో హాస్పిటల్లో సంప్రదించగా లక్షల్లో ఒకరికి వచ్చే అవాస్కులర్ నెక్రోసిస్ అనే అరుదైన వ్యాధిగా గుర్తించి పూర్తిగా పాడైపోయిన తొంటి తొలగించి దాని స్థానంలో హిప్ రిప్లేస్మెంట్ చేసినట్లు తొంటికి ఆపరేషన్ నిర్వహించి పూర్తిగా నయం చేసినట్లు వైద్యులు తెలిపారు. 15 రోజులలో పై నలుగురు వ్యక్తులకు వచ్చిన అరుదైన వ్యాధులను తగ్గించి ఆసుపత్రిలో చక్కని వైద్యాన్ని అందించినట్లు వైద్యులు తెలిపారు. వైద్యులు తమకు పునర్జన్మను ఇచ్చారని చక్కని వైద్యాన్ని అందించారని ఈ సందర్భంగా రోగులు తెలిపారు. సమావేశంలో కార్డియాలజీ డాక్టర్ ఆనంద్ రాజ్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రజినీష్, జనరల్ సర్జన్ డాక్టర్ త్రివిక్రమ్, ఆర్తో సర్జన్ డాక్టర్ కిషోర్ చిట్టా, డాక్టర్ పరిషరాములు, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల సేవలు మరువలేనివి



- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**నవతెలంగాణ-మిరుదొడ్డి:** తెలంగాణ గ్రామీణ అభివృద్ధిలో సర్పంచులు కీలక పాత్ర పోషించారని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రశంసించారు. 5 ఏళ్ల పదవీ కాలం పూర్తి కావడంతో వారికి వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేసీఆర్ ఆధ్వర్యంలో నూతన పంచాయతీ రాజ్ చట్టానికి రూపకల్పన చేసి గ్రామీణాభివృద్ధికి పెద్దపీత వేయడం జరిగిందన్నారు. కేసీఆర్ అడుగు జాడల్లో సర్పంచులు ముందుకు సాగారన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా గ్రామ గ్రామాన స్మశాన వాటికలు, చెత్త సేకరణ కోసం ట్రాక్టర్ లు, డంపింగ్ షేడ్, నర్సరీలు, పార్కులు, క్రీడా మైదానాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. గ్రామీణ అభివృద్ధిలో కీలకపాత్ర పాత్ర పోషించిన సర్పంచుల పాత్ర మరువలేమన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో అభివృద్ధితో పాటు గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఘన విజయం అందించడంలో ప్రత్యేక కృషి చేసిన సర్పంచులు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజల్లో ఉన్న వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. దుబ్బాక నియోజకవర్గ ప్రజల పక్షాన గ్రామ పంచాయతీ పాలక వర్గంకు ధన్యవాదాలు తెలిపారు. వారి సేవలు మరువలేమన్నారు.

# దూల్మిట్ట ప్రజలకు రుణపడి ఉంటా

- మండల ఏర్పాటుకు సహకరించిన వారికి కృతజ్ఞతలు
- ప్రజలు ఏ అవకాశం కల్పించినా సేవ చేస్తా
- భావోద్వేగానికి లోనైన సర్పంచ్ దీపిక



**నవతెలంగాణ-మద్దూరు**

తనను దూల్మిట్ట సర్పంచిగా గెలిపించి సేవ చేసే భాగ్యాన్ని కల్పించినందుకు గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని దూల్మిట్ట సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం దూల్మిట్ట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులకు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అభినందన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నాచగోని పద్మ వెంకట్ గౌడ్‌లు మాట్లాడుతూ దీపిక వేణుగోపాల్ రెడ్డి సర్పంచ్‌గా గెలిచిన నాటి నుంచి ఐదేళ్లపాటు ప్రజలతో మమేకమై గ్రామ అభివృద్ధికి ఎంతో సేవ చేశారని వారన్నారు. అనంతరం సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనపై నమ్మకంతో సర్పంచ్‌గా గెలిపించినందుకు కృతజ్ఞతగా గ్రామ అభివృద్ధియే లక్ష్యంగా పనిచేశానన్నారు. దూల్మిట్ట మండల ఏర్పాటు కోసం మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, తిగుళ్ల కృష్ణమూర్తి ఎంతో సహకరించారన్నారు. వారి సహకారంతోనే మండల ఏర్పాటు సాధ్యమైందన్నారు. గ్రామాభివృద్ధి కోసం ఎన్నో నిధులు తీసుకొచ్చి ప్రతి వాడలో సీసీ రోడ్డు వేసినట్ల ఆమె తెలిపారు. తన భర్త వేణుగోపాల్ రెడ్డి తనను సర్పంచ్‌గా గెలిపించి అనునిత్యం ప్రజాసేవ కోసం నిస్వార్థంగా పనిచేసిన గొప్ప వ్యక్తి అని ఆమె భావోద్వేగానికి లోనయ్యారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే గ్రామంలో పార్టీలు ఉండాలని, గ్రామ అభివృద్ధిలో పార్టీలకతీతంగా పాటుపడాలని ఆమె కోరారు. ప్రజలు మళ్లీ ఏ అవకాశం ఇచ్చిన గ్రామ అభివృద్ధికి పని చేస్తానని ఆమె తెలిపారు. అనంతరం సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులను గ్రామస్తులు ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, కుల సంఘాలు, పెద్ద ఎత్తున పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

- బీఆర్ఎస్ ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకుడు గూగులోతు తిరుపతి నాయక్



**నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్**

బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటిస్తూ అధికారికంగా నిర్వహించాలని బీఆర్ఎస్ ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకుడు గూగులోతు తిరుపతి నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ 2018లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా జాతికి చేసిన సేవలకు గుర్తించారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఒక్కొక్క జిల్లాకి కోటి రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. బంజారాల ఆత్మ గౌరవాన్ని సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించే దిశగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 15న శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఎంతో ఘనంగా నిర్వహించేవారన్నారు. హుస్నాబాద్ పట్టణంలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 2 కోట్లతో బంజారా భవనాన్ని మంజూరు చేసిందన్నారు. ఆ ఆభవనాన్ని పూర్తి చేసి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను జరపాలని కోరారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గిరిజనులకు పది శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ నాయకులు గుగులోతు రాజు నాయక్, కృష్ణ నాయక్, మాలోతు సత్యం నాయక్, భూక్య వీరన్న నాయక్, భూక్య తిరుపతి నాయక్, అజ్మీర, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చేసిన సేవలు గుర్తింపునిస్తాయి



**నవతెలంగాణ-నంగునూరు :** విధి నిర్వహణలో చేసిన సేవలు ఎప్పటికీ గుర్తింపునిస్తాయని గ్రామ సర్పంచ్ ఐలేని సత్తవ్వ తెలిపారు. మండలంలోని ఖానాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ మధ్యనే బదిలీపై వెళ్లిన హెచ్‌ఎం సుధాకర్ రావును బుధవారం సన్మానించారు. పాఠశాలకు బదిలీపై వచ్చిన హెచ్‌ఎం ముకుందంకు స్వాగతం పలికారు. అనంతరం ఖానాపూర్ గ్రామపంచాయితీ పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. పదవి కాలం ముగిసినందున గ్రామ సర్పంచ్ ఐలేని సత్యవ్వ, ఉపసర్పంచ్ ఏరువా లలిత భాస్కర్ రెడ్డి, వార్డు సభ్యుల సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడి టీచర్స్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## పేదలు, రైతులకు ఉపయోగపడే విధంగా బడ్జెట్ కేటాయించాలి

- బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ గౌడ్



**నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్**

ఫిబ్రవరి 1న ప్రారంభం కాబోయే పార్లమెంట్ సమావేశంలో పేదలు, రైతులకు ఉపయోగపడే విధంగా బడ్జెట్ రూపొందించాలని బీఆర్ఎస్ పార్టీ హుస్నాబాద్ మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ గౌడ్ కోరారు. గ్రామీణ పల్లె సీమలు దేశానికి పట్టుకొమ్మలని, అలాంటి పల్లెల్లో నేడు వ్యవసాయ రంగం అనేక ఒడిదోడుకులను ఎదుర్కొంటుందన్నారు. గ్రామాలలో వ్యవసాయానికి రైతు కూలీలు దొరకడం లేదని వ్యవసాయ రంగం నిర్లక్ష్యానికి గురవుతుందన్నారు. గ్రామాల్లో నేటికీ కోట్ల మంది నిరుపేదలు పక్కా ఇల్లు లేక జీవిస్తున్నారని, ఇల్లు నిర్మించడం కోసం కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.7 లక్షల వరకు రాయితీ అందించాలన్నారు. గృహోపకరమైన వస్తువులపై జీఎస్టీ తగ్గించి పేదలకు అనుకూలమైన బడ్జెట్ రూపొందించాలన్నారు. రైతులకు ఎరువులపై సబ్సిడీని మరింత పెంచాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారు.

## మైనంపల్లి హన్మంతరావును కలిసిన దాసరి రాజు



**నవతెలంగాణ-సిద్దిపేట**

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుని మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కో-ఆర్డినేటర్ దాసరి రాజు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకునే విధంగా కంకణబద్ధులై పనిచేయాలని సూచించారని తెలిపారు. త్వరలోనే మైనంపల్లి హన్మంతరావు సిద్దిపేటకు వస్తానన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి కొండలవాడి సతీష్, నియోజకవర్గ అధ్యక్షుడు బడికోల్ రాకేష్ యాదవ్, రూరల్ మండల అధ్యక్షుడు రఘుపతి, నంగునూర్ మండల అధ్యక్షుడు మహేష్, నాయకులు జనార్ధన్, రాకేష్, తరుణ్, సంపత్, రాకేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి సర్పంచులు ఎంతో కృషి చేశారు

- పదవీకాలం ముగిసిన సర్పంచులకు సన్మానం
- ఎంపీపీ తలారి కీర్తన కిషన్



**నవతెలంగాణ-కొమురవెల్లి**

గ్రామాల అభివృద్ధికి సర్పంచులు ఎంతో కృషి చేశారని ఎంపీపీ తలారి కీర్తన కిషన్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో పదవీకాలం ముగిసిన సర్పంచ్‌లను ఎంపీపీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సెక్రటరీలు, సర్పంచులు, అధికారులు మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో గ్రామాల్లో సర్పంచులతో కలిసి పనిచేసిన అనుభవాలను, సాధించిన ప్రగతిని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సర్పంచులు వారి వారి గ్రామాలను అభివృద్ధి చేయడంలో ఎంతో శ్రమించి విజయం సాధించారన్నారు. గడిచిన ఐదేళ్లలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధి సర్పంచులకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిందన్నారు. ప్రతి గ్రామంలో వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణాలు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, 30 రోజుల ప్రణాళికలు గ్రామాల శుభ్రత పాత ఇళ్ల తొలగింపు లాంటి కార్యక్రమాలు అధికారుల సహకారంతో సాధించారని కొనియాడారు. అనంతరం ఎంపీడీవో అనురాధ మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని గ్రామాలు బాగుంటేనే దేశ ప్రగతి బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సిద్ధప్ప, వైస్ ఎంపీపీ రాజేందర్ రెడ్డి, కార్యాలయ సూపరిండెంట్ వకుళ భరణం రాంప్రసాద్, ఎంపీటీసీలు సర్పంచులు పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసం పాటుపడదాం




**నవతెలంగాణ -దుబ్బాక**

పదవిలో ఉన్నా లేకున్నా ప్రతి ఒక్కరం ప్రజా సంక్షేమం కోసం పాటుపడదామని, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేద్దామని ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి సూచించారు. ఐదేళ్ల కాలంలో సర్పంచ్ లతో ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తుచేసుకొని వారి అనుభవాలను పంచుకున్నారు. బుధవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన "మండల సర్పంచుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం"లో ఎంపీపీ పాల్గొని మాట్లాడారు. సర్పంచ్‌ల పదవి కాలం ముగిసినందున ఒకింత బాధగా ఉన్నా ప్రతి ఒక్కరం ఇంతకుముందు వలే కలిసి ఉండాలని కోరారు. ఈ సందర్భంగా మండలంలోని సర్పంచ్‌లను శాలువాలతో సన్మానించి మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కడ్తాల రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ అస్క రవి, పీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాష్, ఏఎంసీ చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మండలాధ్యక్షుడు సద్ది రాజిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మంద చంద్రసాగర్, ఎంపీడీవో వేలేటి భాస్కర శర్మ, ఎంపీఓ నరేందర్ రెడ్డి, మండల సర్పంచులు, ఎంపీటీసీ లు, పంచాయతీ కార్యదర్శులు, పలువురు పాల్గొన్నారు.

## నేడు సర్వసభ్య సమావేశం

**నవతెలంగాణ-మద్దూరు**

నేడు మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి,అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్,బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వసభ్య సమావేశానికి అధికారులు ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు. అదేవిధంగా సర్పంచ్ ల పదవీకాలం ముగియడంతో సర్పంచులకు మండల పరిషత్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సన్మాన కార్యక్రమానికి సర్పంచులు ప్రతి ఒక్కరు హాజరుకావాలని ఆయన కోరారు

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**నవతెలంగాణ-మద్దూరు**



వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ అలీ అన్నారు. బుధవారం మండలంలోని రేబర్తి గ్రామంలో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనానికి సంబంధించిన పత్రాలు ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎస్ఐ జిల్లా జగదీష్, కానిస్టేబుల్ పరుశురాం, మహేందర్ పాల్గొన్నారు.

## గద్దర్ చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

**నవతెలంగాణ -గజ్వేల్**



ప్రజా యుద్ధనౌక గద్దర్ జీవిత చరిత్రను ప్రభుత్వ పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రాములు, మాల మహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్ అన్నారు. గద్దర్ జయంతి సందర్భంగా బుధవారం అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్దర్ త్యాగం వెలగట్టలేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు చిప్పల యాదగిరి, బాల్ నర్సయ్య, సత్యనారాయణ, రజక సంఘం నాయకులు శ్రీధర్, మోచ సంఘం నాయకులు ప్రభాకర్, డి బిఎఫ్ నాయకులు వేణు, మాల మహానాడు నాయకులు రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్ కోసం ఎదురుచూపు

- ఉచిత 200 యూనిట్ల భారం రూ.7.5 కోట్లు
- సిద్దిపేట జిల్లాలో 2.67 లక్షల దరఖాస్తులు

**నవతెలంగాణ-సిద్దిపేట**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అభయ హస్తం కింద ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఉచిత విద్యుత్ పథకాన్ని ఎప్పటి నుంచి అమలు చేస్తారోనని జిల్లాలోని నిరుపేదలు కళ్లల్లో ఒత్తులు వేసుకుని చూస్తున్నారు. గత ప్రభుత్వ పాలనలో విద్యుత్ బిల్లుల రేట్లు విపరీతంగా పెరిగిపోవడంతో పేదలు విద్యుత్ చార్జీలు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలనలో భాగంగా డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజల నుంచి వివిధ పథకాల కోసం దరఖాస్తులు స్వీకరించారు. సిద్దిపేట జిల్లావ్యాప్తంగా వివిధ పథకాల కోసం 3,25,214 మంది ప్రజలు దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. అందులో 200 యూనిట్ల విద్యుత్ చార్జీలను ప్రభుత్వం చెల్లించడానికి జిల్లావ్యాప్తంగా 2,67,734 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ పథకం ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుందని ప్రజలు ఎదురు చూస్తున్నారు.



### ప్రభుత్వంపై రూ.7.5 కోట్ల భారం

సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా గృహ అవసరాల కోసం 3,00, 194 విద్యుత్ కనెక్షన్స్ ఉన్నాయి. వీటి నుండి ప్రతినెలా విద్యుత్ సంస్థకు రూ 8.93 కోట్లు బిల్లుల రూపంలో ప్రజలు డబ్బు చెల్లిస్తున్నారు. విద్యుత్ సంస్థ అధికారుల లెక్కల ప్రకారం 1 - 50 యూనిట్ల వరకు 1,38,684 సర్వీసులు, 51 - 100 యూనిట్ల వరకు 99,141 సర్వీసులు, 101 - 200 యూనిట్ల వరకు 54, 358 సర్వీసులు ఉన్నాయి. మొత్తంగా 2,92,183 విద్యుత్ సర్వీసులు 200 యూనిట్లలోపు వాడకంగా ఉన్నాయి. పైనపేర్కొన్న విద్యుత్ కనెక్షన్ల నుండి ప్రతినెలా విద్యుత్ సంస్థకు రూ.7.51 కోట్ల బిల్లులను ప్రజలు చెల్లిస్తున్నారు.




## ప్రతి ఆదివారం కూరగాయల మార్కెట్

**నవతెలంగాణ -నంగునూరు**

నంగునూరు మండల కేంద్రంలో అదనంగా ప్రతి ఆదివారం కూరగాయల మార్కెట్ ప్రారంభం కానుంది. నంగునూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ చౌరస్తా ( వివేకానంద కాలనీ ) వద్ద ప్రతి ఆదివారం రోజున సాయంత్రం 3 గంటల నుంచి కూరగాయల మార్కెట్ ను నిర్వహించడం జరుగుతుంది. మండల ప్రజలు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ గమనించి, సద్వినియోగం చేసుకోగలరు.

## ఫిబ్రవరి చివరి వరకు సీసీఐ కొనుగోళ్లు

**నవతెలంగాణ- గజ్వేల్**



ఫిబ్రవరి చివరి వరకు సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం కొనసాగుతుందని జిల్లా మార్కెట్ శాఖ అధికారి నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. రైతులు ఆందోళన చెందకుండా పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి విక్రయించుకోవాలన్నారు. రైతులు సహకరించాలన్నారు.

## కూడవెల్లి వాగులోకి నీటిని విడుదల చేయండి

- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

**నవతెలంగాణ-గజ్వేల్**



కూడవెల్లి వాగులోకి మల్లన్నసాగర్ ద్వారా నీటిని విడుదల చేయాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కూడవెల్లివాగు పరీవాహక ప్రాంతం పొడుగునా వేలాది ఎకరాల్లో పంటలు సాగు చేసిన రైతులు నీటి కోసం ఎదురు చూస్తున్నారన్నారు. గతంలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులు రైతుల కోరిన వెంటనే సాగునీటిని విడుదల చేశారన్నారు.

## ఐదు సంవత్సరాల కాలం సంతృప్తి ఇచ్చింది

- కొల్గురు సర్పంచ్ మల్లం రాజు

**నవతెలంగాణ -గజ్వేల్**

ఐదు సంవత్సరాల సర్పంచ్ పదవి సంతృప్తినిచ్చిందిని గజ్వేల్ మండలం కొలుగూరు గ్రామ సర్పంచ్ మల్లం రాజు అన్నారు. బుధవారం గజ్వేల్‌లో మాట్లాడుతూ బుధవారంతో పదవీకాలం ముగుస్తున్నందున ఐదు సంవత్సరాల అభివృద్ధిపై కొన్ని విషయాలను ఆయన వివరించారు. ప్రజల సహకారంతో కొంత అభివృద్ధి సాధ్యమైందన్నారు. మరింత అభివృద్ధి మిగిలి ఉందన్నారు. అవకాశం వస్తే మళ్లీ పోటీ చేస్తానన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు, ఇతర అభివృద్ధి పనులు దాదాపు రూ.రెండు కోట్లతో చేపట్టినట్లు పేర్కొన్నారు. మరో రూ.రెండు కోట్ల అభివృద్ధి పనులు మిగిలి ఉన్నాయని చెప్పారు. నిధులపరంగా, రాజకీయపరంగా, కరోనా వైరస్ మూలంగా కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నా ప్రజలు తనకు అండగా ఉండడంతో అభివృద్ధి సాధ్యమైందన్నారు. డంపింగ్ యార్డు, పల్లెప్రకృతి వనం, సీసీ రోడ్లు, ఫంక్షన్ హాల్ నిర్మాణాలు, కొన్ని సామాజిక భవనాలు పూర్తి చేసినట్లు చెప్పారు. 99 శాతం రెవెన్యూ సమస్యలు పూర్తి చేయడంతో తనకు తృప్తి కలిగిందన్నారు. గ్రామంలో 135 మందికి దళిత బంధు ఇప్పించినట్లు పేర్కొన్నారు. అప్పటి మంత్రి హరీష్‌రావు గ్రామాన్ని దత్త తీసుకున్నారని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఉప సర్పంచ్ తో పాటు వార్డు నెంబర్లు ప్రజలు ఎంతో సహకరించాలని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## గద్దరన్న చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చాలి

**నవతెలంగాణ జగదేవపూర్**



జగదేవపూర్‌లో గల అంబేద్కర్ చౌరస్తాలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ప్రజాయుద్ధనౌక గద్దరన్న జయంతి నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మాల మహానాడు మండల అధ్యక్షుడు శివలింగం మాట్లాడుతూ గద్దర్ త్యాగం వెళకట్టలేనిదని అన్నారు. ఆయన ఆశయసిద్ధికి బహుజనులందరూ ఏకమై రాజ్యాధికారం కోసం ఉద్యమించాలన్నారు. ట్యాంక్ బండ్‌పై గద్దర్ విగ్రహం పెట్టాలన్నారు. ఆయన పేర స్మృతివనం ఏర్పాటు చేయాలన్నారు. మెదక్‌కు గద్దర్ జిల్లాగా నామకరణం చేయాలని కోరారు. కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, బిఆర్ఎస్ జగదేవపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ద నాగరాజు, ఎమ్ జే ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామస్వామి, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు జంగని ఐలయ్య, సర్పంచ్ రాజు, నాయకులు కనకరాజు, లోలోకర్ రెడ్డి,మహేష్, ఆంజనేయులు, వెంకట్ రెడ్డి, కనకయ్య జర్నలిస్టులు నర్సింలు, పరశురామ్, దోమ నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత



**నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్**

హుస్నాబాద్ మండలంలోని కుచనపల్లి గ్రామానికి చెందిన మాటూరి రవి, ఐలేని సాంబరెడ్డి ఇటీవల మృతి చెందారు. మృతుల కుటుంబ సభ్యులను నేస్తం సొసైటీ సభ్యులు పరామర్శించారు. మృతుల కుటుంబాలకు నేస్తం సోషల్ సర్వీస్ సొసైటీ మడప రాజిరెడ్డి సహకారంతో ఒక్కో కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి మడప యాదవ రెడ్డి, సొసైటీ సభ్యులు బండి వంశీ, రంజిత్,నిమ్మకంటి కార్తీక్, నమిలికొండ శ్రవణ్, జానకి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూ అక్రమాలపై ఏసీబీ అధికారులు విచారించాలి

**నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్**

హుస్నాబాద్‌లో గత ప్రభుత్వం హయాంలో వివిధ పార్టీల నాయకులు భూ ఆక్రమణకు పాల్పడ్డారని, మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి ఏసీబీ అధికారులతో విచారణ చేయించాలని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ కోరారు. హుస్నాబాద్ పట్టణంలో 2009 నుండి 2023 సంవత్సరం వరకు ఎన్నో ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు కబ్జాకు గురైనట్లు తెలిపారు. ధరణి పోర్టల్ లో అసైన్డ్ భూములకు సంబంధించి అనుభవదారు కాలం తీసేయడంతో వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు ఇష్టారాజ్యంగా భూముల అక్రమణ చేశారన్నారు. అసైన్డ్ భూములకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఉండయి కాబట్టి పక్క ఇంటి నెంబర్లతో, గతంలోనే ఏదో ఇల్లు ఉన్నట్టు గ్రామపంచాయతీ, పురపాలక రికార్డులలో ఒక ఇంటి నెంబర్ కేటాయించి అట్టి భూములను కాజేశారన్నారు. భూముల విలువ కోట్ల రూపాయలకు చేరిందని, భూ అక్రమాణ పై విజిలెన్స్ మరియు ఏసీబీ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సత్వరమే విచారణ జరిపించాలని డిమాండు చేశారు.



## కాంగ్రెస్ పటిష్టానికి కృషి చేయాలి

**నవతెలంగాణ -నంగునూరు**



కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, నంగునూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తప్పట శంకర్ అన్నారు. బుధవారం నంగునూరు మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుని ఎన్నికకు తప్పెట శంకర్ హాజరై గ్రామ కమిటీని ప్రకటించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బస్వరాజు రాములును ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకుడు సామాన్య ప్రజల వద్దకు తీసుకెళ్లాలన్నారు. నియామక పత్రాన్ని దేవులపల్లి యాదగిరి చేతుల మీదుగా అందుకున్నారు. కార్యక్రమంలో మండల ప్రచార కార్యదర్శి ముస్త్యాల యాదగిరి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చెలికాని యాదగిరి యాదవ్, ఓబీసీ మండల అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రాగుల కృష్ణ, దేవులపల్లి శ్రీకాంత్, ఎం.డీ.రఫీక్, దుద్దెడ రాములు, చంద్రమౌళి,పోచయ్య, సుద్దాల మహేందర్ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులకు సన్మానం

**నవతెలంగాణ -నంగునూరు**



నంగునూరు మండల కేంద్రంతో పాటు గట్ల మల్యాల గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులను బుధవారం ఘనం గా సన్మానించినట్లు కార్యదర్శులు చంద్రకళ, లలిత తెలిపారు. ఐదు సంవత్సరాల అభివృద్ధి పనులను వివరించారు. గ్రామ అభివృద్ధికి వారు చేసిన సేవలు ఎప్పటికీ గుర్తించుకుంటారని పేర్కొన్నారు. గ్రామ సర్పంచులు చౌడుచెర్ల మమతా జయపాల్ రెడ్డి, తిప్పని రమేష్, ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్, ఉపసర్పంచ్లు అన్నాసు ప్రకాష్ రెడ్డి, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పౌరుల హక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

**నవతెలంగాణ-మద్దూరు**

పౌరుల హక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మద్దూరు ఎస్సై షేక్ యూనుస్‌అహ్మద్‌అలీ అన్నారు. బుధవారం మండలంలోని రేబర్తి గ్రామంలో రెవెన్యూ అధికారులతో కలిసి పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పౌరుల హక్కులకు ఎవరు భంగం కలిగించినా వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కులం పేరుతో ఎవరిని దూషించవద్దన్నారు. అందరూ కలిసిమెలిసి ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఏఎస్ఐ జిల్లా జగదీష్, ఆర్ ఐ రమేష్, రెవెన్యూ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఉపసర్పంచ్‌కు తెలియకుండానే డబ్బులు మాయం

**నవతెలంగాణ-జగదేవపూర్**

సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం చెక్ పవర్ కల్పించింద. ఈ ఇద్దరు సంతకాలు చేస్తేనే గ్రామ పంచాయతీ ఖాతా నుంచి డబ్బులు విడుదలవుతాయి. ఉపసర్పంచ్‌కు తెలియకుండానే డబ్బులు కాజేసిన సంఘటన జగదేకపూర్‌లో చోటు చేసుకుందని ఉపసర్పంచ్ బింగి మల్లేష్ తెలిపారు. ఐదు నెలలుగా తనకు తెలియకుండానే సర్పంచ్, ఈవో, కంప్యూటర్ ఆపరేటర్లు కుమ్మక్కై పంచాయతీ ఖాతా నుంచి డబ్బులు డ్రా చేశారని చెప్పారు. గ్రామపంచాయతీ ఖాతా నుంచి రూ.25 లక్షల నుంచి రూ.30 లక్షలు డ్రా చేశారన్నారు. ఈ విషయంపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. ఎంపీడీవో పట్టాభి రామారావుకు వినతి పత్రం అందజేశామన్నారు. వారు డ్రా చేసిన డబ్బులు గ్రామ పంచాయతీ ఖాతాలో జమ చేయకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. వినతిపత్రం అందించిన వారిలో వార్డు సభ్యులు మహేష్ ఉన్నారు.



## గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

- ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి

**నవతెలంగాణ-దుబ్బాక**



గ్రామాభివృద్ధిలో సర్పంచులది కీలక పాత్ర అని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కొనియాడారు. మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామాన స్మశాన వాటికలు, చెత్త సేకరణ వాహనాలు, డంపింగ్ షెడ్లు, నర్సరీలు, క్రీడా మైదానాలు వంటి అభివృద్ధి కార్యక్రమాలను, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు సర్పంచులు అవిశ్రాంతంగా కృషి చేశారన్నారు. వారి సేవలను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధిలో సర్పంచులు తనకు పూర్తిగా సహకరించారని, వారి సేవలను మరువలేమని కితాబిచ్చారు.

# పంట పొలాలను పరిశీలన

**నవతెలంగాణ -నంగునూరు**

నంగునూరు మండలంలోని అంక్షాపూర్, ఖానాపూర్, నాగరాజ్‌పల్లి, నంగునూరు, సిద్దన్నపేట గ్రామాల్లో బుధవారం వ్యవసాయ శాఖ, తోర్నాల పరిశోధన స్థానం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో వరి పంట పొలాలను పరిశీలించారు. వరిలో మొగిపురుగు (కాండం తొలిచే పురుగు) ఉధృతి ఎక్కువగా ఉందని గమనించారు. మొగి పురుగు యొక్క ఉధృతి తగ్గించడానికి చేపట్టవలసిన నివారణ చర్యల గురించి వ్యవసాయ పరిశోధన స్థానం తొర్నాల నుంచి డాక్టర్ పల్లవి రైతులకు తగు సలహాలు, సూచనలు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ, తాజా ప్రజాప్రతినిధులు, మండల వ్యవసాయ అధికారి గీత, వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నాల శాస్త్రవేత్త డాక్టర్ పల్లవి, వ్యవసాయ విస్తరణ అధికారి శిరీష, సాయి వర్మ రైతులు పాల్గొన్నారు.



## స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**నవతెలంగాణ-నంగునూరు**



పదోతరగతి విద్యార్థులు స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి సూచించారు. బుధవారం నంగునూరు మండలం అంక్షాపూర్, పాలమాకుల ఉన్నత పాఠశాలల్లో సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పంపించిన డిజిటల్ కంటెంట్ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఎడ్ల సోమిరెడ్డి,రాగుల సారయ్య, సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆనగోని లింగంగౌడ్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సందబోయిన శ్రీకాంత్ యాదవ్, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ , బీఆర్ఎస్వై నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం



**నవతెలంగాణ-రాయపోల్**

దేశ అభివృద్ధిలో పల్లెలే పట్టుకొమ్మలు, గ్రామ అభివృద్ధిలో ప్రథమ పౌరులుగా సర్పంచుల పాత్ర కీలకం.ప్రజల కష్టనష్టాల్లో ఐదేళ్ల పాటు అండగా ఉండి, ప్రజా సమస్యలు తీర్చుతూ, నిత్యం ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచిన నేతలు సర్పంచులు అని ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్,ఎంపీడీవో మున్నయ్య అన్నారు. బుధవారం రాయపోల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్పంచుల సన్మాన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొన్ని గ్రామ పంచాయతీలకు పెండింగ్ బిల్లులు రాలేదని, త్వరలోనే వచ్చే విధంగా కృషి చేస్తామని, పెండింగ్ బిల్లుల విషయంలో సర్పంచ్ లు అసంతృప్తి చెందకూడదని తెలిపారు. గ్రామాలలో పనిచేసిన వాళ్ళకి గౌరవం ఎప్పుడైనా దక్కుతుందనీ, ఐదు సంవత్సరాల పదవి కాలంలో గ్రామాలలో జరిగిన అభివృద్ధి రేపటి తరాలకు దిశా నిర్దేశనం చేస్తుందని అన్నారు.అనంతరం సర్పంచులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ పాలక వర్గం సహకారం అధికారుల సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసుకున్నామని, పదవి కాలంలో చేసిన అభివృద్ధి పనుల బిల్లులు పెండింగ్ ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.సర్పంచుల కష్టాన్ని గుర్తించి వారికి సన్మానం చేసిన ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్.ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మీనారాయణ, ఏపీవో రాములు, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్, సీనియర్ అసిస్టెంట్ ముత్తాలీఫ్ పాల్గొన్నారు.

## మెదక్ ఎంపీగా బీఎస్పీ అభ్యర్థినే గెలిపిద్దాం

- మల్లేశం యాదవ్

**నవతెలంగాణ-దుబ్బాక**

త్వరలో నిర్వహించనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ ఎంపీగా బీఎస్పీ అభ్యర్థినే గెలిపిద్దామని ఆ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ సల్కం మల్లేశం యాదవ్ కోరారు. మాజీ సీఎం మాయావతిని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. బుధవారం దుబ్బాకలోని బీఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ సర్కార్ దేశాన్ని అప్పుల కుప్పగా మార్చిందన్నారు. మోదీ పాలనలో దళితులు, మైనార్టీలపై దాడులు పెరిగాయని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల రక్షణ కోసం బీఎస్పీ అభ్యర్థినే ఎంపీగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీఎస్పీ దుబ్బాక మండల అధ్యక్షుడు సుద్దాల రాజు,కోశాధికారి ఎడ్ల శంకర్ ఉన్నారు.




## నీచ రాజకీయాలకు పాల్పడుతున్న కేసీఆర్

- టీజేఎస్ జిల్లా అధ్యక్షులు నిరుడు స్వామి

**నవతెలంగాణ-గజ్వేల్**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని టీజేఎస్ జిల్లా అధ్యక్షులు నిరుడు స్వామి విమర్శించారు. తెలంగాణ ఉద్యమం కోసం అందరినీ ఏకం చేసిన కోదండరాంపై కేసీఆర్ చేస్తున్న నీచ రాజకీయాలను నిరసిస్తూ బుధవారం గజ్వేల్‌లో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్సీ పదవి కోదండరాంకు ఇవ్వడంతో ఆయన ప్రమాణస్వీకారాన్ని మాజీ సీఎం కేసీఆర్ అడ్డుకుంటున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ దిగజారుడు రాజకీయాలు చేస్తోందన్నారు. తెలంగాణ ప్రజలు 2023 ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పినా కేసీఆర్‌కు ఇంకా సిగ్గు రాలేదన్నారు.



## రూ.2 లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలి

**నవతెలంగాణ-మద్దూరు:** రూ.రెండు లక్షల రైతు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మంద సుమన్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీ పథకాలని ఉచిత హామీలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పటివరకు రైతు రుణమాఫీ చేయకపోవడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ప్రమాణం స్వీకారం చేసిన వెంటనే రూ. రెండు లక్షలు రైతుల ఖాతాలలో జమ చేస్తామని కల్లిబొల్లి కబుర్లు చెప్పి అధికారంలోకి వచ్చాక రుణ మాఫీ ఊసే ఎత్తడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయాలని కోరారు.



## ఫాస్ట్ నెట్‌బాల్‌లో సత్తాచాటిన క్రీడాకారిణి పావని

**నవతెలంగాణ -గజ్వేల్**

జాతీయస్థాయి ఫాస్ట్ 5 నెట్ బాల్ పోటీల్లో సిద్దిపేట జిల్లా క్రీడాకారుని పావని సత్తా చాటినట్లు ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్ తెలిపారు. బుధవారం గజ్వేల్ లో పావనినీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28 నుండి 31 వరకు నిర్వహించిన రెండవ జూనియర్ జాతీయ స్థాయి బాలికల ఫాస్ట్ ఫైవ్ నెట్ బాల్ ఛాంపియన్షిప్లో పోటీలు మధ్యప్రదేశ్లోని కార్గోస్ జిల్లా లో నిర్వహించారు. క్రీడల్లో తెలంగాణ జట్టుకు కెప్టెన్ గా పావని బాధ్యతలు చేపట్టి కాంస్య పథకాన్ని సాధించినట్లు ఆయన తెలిపారు. సందర్భంగా ఆమెను అందరూ అభినందించారు.



## జోనల్ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్

నవతెలంగాణ-రామచంద్రాపురం



వెస్ట్ జోన్ కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్న స్నేహ శబరిష్‌ను రామ చంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. రామచంద్రా పురం ప్రాంతంలో ఉన్న సమస్యలను వివరించి నిధుల మంజూరు గురించి జోనల్ కమిషనర్‌తో చర్చించినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నగేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల కోసం రూ.10 వేల సాయం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని బీరప్ప బస్తీలో నివసిస్తున్న లక్ష్మణ్‌రావు అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడిది పేద కుటుంబం కావడంతో.. బీఆర్ఎస్ నాయకుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆ కుటుంబాన్ని ఓదార్చి.. అంత్యక్రియలకు రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆనంద్ కృష్ణారెడ్డికి మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏఐఎస్ఎస్‌డీ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-జిన్నారం



ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్(ఏఐఎస్ఎస్‌డీ) 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బొల్లారం సీఐ నయీమోద్దీన్, ఎస్సై దశరథ్‌లు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎస్‌డీ రాష్ట్ర నిర్మాణ కార్యదర్శి, దళిత రత్న కాసాల అంబదాస్ మాట్లాడుతూ.. వారికి అంబేద్కర్ చిత్రపటాన్ని, అంబేద్కర్ జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాలను అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎస్డి జిన్నారం మండల అధ్యక్షులు జానకంపేట రాజు, మాదారం గ్రామ మాజీ అధ్యక్షులు అరబ్ గూడెం రాజు, బొల్లారం గ్రామ కమిటీ సభ్యుడు కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెందాలి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెందాలని జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్‌రెడ్డి అన్నారు. బొల్లారం మునిసిపల్ పరిధిలోని న్యూ బస్టాండ్ దగ్గర మహీందర్ నూతన ఎలక్ట్రికల్ దుఖాణాన్ని ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి బాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెంది, యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్లర్లు బీరప్ప యాదవ్, రత్నం,బొల్లారం వాసులు పాల్గొన్నారు.

## విద్యార్థులందరూ ఇష్టపడి చదవాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

విద్యార్థులందరూ కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలని సాహితీ జూనియర్ మరియు శ్రీ యువ చైతన్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.కిషన్ అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో కళాశాల వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులందరూ కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. నీట్ కోచర్ విజయ్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని.. కష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో యాజమాన్య సభలు నరేష్ కుమార్ చారి, అనిల్‌కుమార్, మారుతిరావు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్‌టీఏ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు

నవతెలంగాణ-కంది

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, బ్లెడ్‌బ్యాంకు సౌజన్యంతో మండల కేంద్రంలోని ఆర్‌టీఏ కార్యాలయంలో బుధవారం మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, కృషవేణి, శ్రీనివాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో దాదాపు 48 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో సైంటిఫిక్ రంగోలి

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాల కళాశాల ప్రాంగణంలో జన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం సైంటిఫిక్ రంగోలి సైన్స్ ఫేర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జన్య ల్యాబ్ ఇన్ ఎ బాక్స్ కార్యక్రమంలో భాగంగా జన్య బోధనా అభ్యసన పరికరముల ద్వారా తరగతి గదిలో కృత్యముల అంశాల ద్వారా సైన్స్, గణితం తదితరు విభాగాల్లో విద్యార్థులు ముగ్గుల రూపంలో వినూత్నంగా ప్రదర్శనలను ఆవిష్కరించారు. సృజనాత్మకత, సృజనాత్మకత అయితే అంశాలను వెలికి తీయడంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జన్య ఫౌండేషన్ ప్రతినిధి రామకృష్ణ స్థానిక గిరిజన గురుకులం ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కేవీపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ





నవతెలంగాణ-సదాశివపేట

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల తహసీల్దార్ చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. మహనీయుల ఫొటోల కూడిన క్యాలెండర్ తీసుకురావడం అభినందనీయమని.. కేవీపీఎస్ సంఘాన్ని అభినందించారు. ఈ సందర్భంగా కేవీపీయస్ జిల్లా అధ్యక్షులు పి. అశోక్ మాట్లాడుతూ.. గత 20 ఏండ్లుగా ప్రతీయేడు కేవీపీఎస్ ఆధ్వర్యంలో మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే వంటి మహనీయుల ఫొటోలతో క్యాలెండర్ తీసుకు వస్తున్నట్టు చెప్పారు. మహనీయుల చూపిన బాటలో ప్రజా, సామాజిక సమస్యలపై సంఘం పోరాడుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు టీ.మలేషం, మండల కార్యదర్శి మహేష్,నాయకులు ప్రభు, కె.సురేష్, నవీన్, సురేష్, శ్రీకాంత్, పవన్, శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**జోగిపేట :** కేవీపీఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 మహనీయుల క్యాలెండర్‌ను జోగిపేట సీఐ నాగరాజు ఆవిష్కరించారు. బుధవారం స్థానిక సీఐ కార్యాలయంలో కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు, అందోల్ ఏరియా కమిటీ కార్యదర్శి విద్యాసాగర్‌ల సమక్షంలో క్యాలెండర్‌ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేవీపీఎస్ ఆధ్వర్యంలో మహనీయుల క్యాలెండర్ ఆవిష్కరించడం అభినందనీయమన్నారు.

# పాత పంటల జాతర ఎంతో అభినందనీయం

నవతెలంగాణ-జహీరాబాద్



డీడీఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్న పాత పంటల జాతర అభినందనీయమని ఏవో ప్రవీణ అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో ప్రిన్సిపల్ అస్లం ఫారుకీతో కలసి జాతర ఊరేగింపును బుధవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. ప్రతీయేడు చిరు ధాన్యాల ప్రాధాన్యత తెలుపుతూ డీడీఎస్ వారు నిర్వహిస్తున్న జాతర ఎంతోమంది చిన్న, సన్నకారు రైతులకు, ప్రజలకు ఉపయోగపడుతున్నదన్నారు. నేడు చిరుధాన్యాల ఆహార పదార్థాల వైపు ప్రతీ ఒక్కరు మొగ్గుచూపుతున్నారన్నారు. వాటి విలువ రోజురోజుకు పెరుగుతున్నదన్నారు. డిగ్రీ కాలేజ్ నుంచి ప్రారంభమైన జాతర ఊరేగింపు కుమార్ హెూటల్ వద్ద నుండి జాతీయ రహదారి గుండా అల్లిపూర్ చౌరస్తా వరకు సాగింది. అక్కడి నుండి అలుగోలు గ్రామానికి వెళ్లినట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతర నిర్వాహకులు మహిళ సంఘాల సభ్యులు వినయ్, మాణిక్యం, సురేష్, రోజమ్మ, నర్సమ్మ, చంద్రకళ, గంశీబాయి, రోజీబాయి తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ



నవతెలంగాణ-సంగారెడ్డి

కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్నగౌడ్ పుట్టినరోజు సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ రోగులకు బుధవారం పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్ ఆధ్వర్యంలో ఆశన్నగౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగాజంగన్న గౌడ్ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలో గౌడ కులస్తుల సంక్షేమం కోసం, కల్లుగీత కార్మికుల ఉపాధి కోసం నిరంతరం పోరాడుతూ వారి అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్న ఆశన్న గౌడ్ ఇలాంటి మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాక్షిం చారు. ఈ కార్య క్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, సంగారెడ్డి మండల అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు కృష్ణాగౌడ్, నాయకులు మల్లేశం గౌడ్, యాదన్న గౌడ్, కృష్ణగౌడ్, వెంకటయ్యగౌడ్, నరసింహగౌడ్, అంజాగౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్పంచులకు వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-కొండాపూర్



సర్పంచుల పదవీకాలం ముగిస్తుండడంతో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులను ఎంపీపీ మనోజ్ రెడ్డి, ఎంపీడీవో మధులత ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జెడ్పీటీసీ పద్మావతి పాండురంగం, ఎంపీటసీ పల్లె రాందాస్ హాజరై మాట్లాడుతూ... ప్రజాప్రతినిధులకు ప్రతీ ఐదు ఏండ్లకు పదవీవిరమణ అనేది సర్వసాధారణమన్నారు. ప్రజాప్రతినిధి తాను చేసే అభివృద్ధే ప్రజలకు ఇచ్చే కొలమానమన్నారు. మండలంలో సర్పంచులు అధికారులకు సహకరించారని, పదవీ విరమణ పొందుతున్న ప్రతి సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని హరిదాస్పూర్ గ్రామపంచాయతీ ఆదర్శంగా నిలిచి రాష్ట్రస్థాయి గుర్తింపు పొందడం సంతోషకరమన్నారు. అనంతరం సర్పంచులను అధికారులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ దుకాణాలు కూల్చివేత

నవతెలంగాణ-జిన్నారం



మండల పరిధిలోని పారిశ్రామిక పంచాయతీ గ్రామ మైన ఖాజిపల్లీ సర్వే నెంబర్ 181లో గల ప్రభుత్వ భూమి లో అనుమతి లేకుండా రోడ్డుపై అక్రమంగా వెలసిన దుకాణాలను అధికారులు కూల్చి వేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయ ప్రకాష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ భూముల్లో అక్రమంగా కట్టడాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలో వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు చేస్తున్న పలువురిని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ప్రెసిడెంట్ సంగ్రామ్ పాటిల్ సెక్రెటరీ వెంకటేశం, అసిస్టెంట్ గవర్నర్ మైపాల్ రెడ్డి,కోశాధికారి రఘువర్దన్ రెడ్డి,వై.నరోత్తం, సంగమేశ్వర్, రుద్రప్ప పాటిల్ నోయల్ నాగభూషణం, చంద్రశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, సిద్దన్న సన్మాన గ్రహీతలు నారాయణ రెడ్డి, సాయి రెడ్డి విఠల్ రెడ్డి, పాండయ్య డాక్టర్ శేషు తదితరులను సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత డాక్టర్ పి శేషు మాట్లాడుతూ.. రోటరీ క్లబ్ తమ సేవలను గుర్తించి సన్మానించడం మరువలేనిదన్నారు. ఈ సన్మానంతో తమ బాధ్యత మరింత పెరిగిందన్నారు.




## పంచాయతీ పాలకర్గానికి సన్మానం

నవతెలంగాణ-గుమ్మడిదల

మండల పరిధిలోని అన్నారం, దోమడుగు, గుమ్మడిదల తదితర గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులను గ్రామస్తులు, పంచాయతీ కార్యాలయాల అధికారులు శాలువా, పూలవ దాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో గ్రామాలను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దడానికి సర్పంచ్, వార్డు సభ్యులు పూర్తి సహాయ సహకారాలు అందజేశారన్నారు. గ్రామాలభివృద్ధిలో జిల్లాలోనే గుమ్మడిదలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కుమార్ గౌడ్, సర్పంచులు మేడిపల్లి మురళి, సంఘం శేఖర్‌గౌడ్, అభిశెట్టి రాజశేఖర్, మద్ది స్వరూప, చిమ్ముల నరసింహారెడ్డి, మొగులయ్య, వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శులు సంగీత, ఈ రాములు, విష్ణువర్ధన్ చారి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్ చిత్రపటం దహనం

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ జన సమితి(టీజేఎస్) ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని ఐబీ కూడలిలో గల తెలంగాణ స్తూపం వద్ద మాజీ సీఎం, బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ చిత్రపటాన్ని బుధవారం దహనం చేశారు. తెలంగాణ ఉద్యమ సారధి, టీజేఏసీ వ్యవస్థాపక చైర్మెన్, టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాంను గౌరవించి కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియామకం చేస్తే.. ఆ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని కేసీఆర్, బీఆర్ఎస్ కుట్రలు చేస్తూ అడ్డుకుంటున్నారని టీజేఎస్ నాయకులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ చిత్రపటాన్ని దహనం చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు తుల్జారెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమ్మరి సాయిలు, నాయకులు శ్రీధర్ మహేంద్ర, విష్ణు వర్ధన్ రెడ్డి, శశికాంత్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**నవతెలంగాణ-మర్కుక్**
మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన గుర్రాల రమేష్(44) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మృతి చెందారు.బుధవారం జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి,ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, మండల బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్, గ్రామ సర్పంచ్ ఎర్రబాగు అశోక్,ఉప సర్పంచ్ గుర్రాల స్వామి తో కలిసి మృతుని కుటుంబ సభ్యులు పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో గ్రామ బీఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

## సర్పంచుకు ఘన సన్మానం



**నవతెలంగాణ-నార్సింగి**
సర్పంచుల పదవీ కాలం బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా నార్సింగి గ్రామ సర్పంచ్, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు ఎర్రం అశోక్ గుప్తాను బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, న్యాయవాది అంచానూరి రాజేష్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి భూపతి రాజులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజేష్, సర్పంచ్ అశోక్ హయాం లో గ్రామంలో జరిగిన అభివృద్ధిని కొనియాడారు. భవిష్యత్తులో ఉన్నత పదవులను పొందాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ప్రాముఖ్యత

- అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే కవ్వంపల్లి

**నవతెలంగాణ-బెజ్జంకి**
అభివృద్ధి పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాముఖ్యతనిస్తుందని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలో రూ.89.51 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ దుకాణాల సముదాయం, ప్రాథమిక పాఠశాలలో నిర్మించిన ప్రహరీ, మూత్రశాలలు, బాలికల ప్రభుత్వోన్నత పాఠశాలలో భోజనశాలను బుధవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కడగండ్ల కవిత, సర్పంచ్ ద్యావనపల్లి మంజుల, ఎంపీటీసీ గుభిరే శారధ, ఉప సర్పంచ్ బండి వేణు యాదవ్, ఎంపీడీఓ దమ్మని రాము, ఎంపీఓ విష్ణు వర్దన్, పంచాయతీ రాజ్ ఏఈ సమ్మయ్య, రోడ్డు భవనాల శాఖ ఏఈలు సాధిక్, హరిప్రసాద్‌లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. మిషన్ కాకతీయలో భాగంగా రూ.30.22 లక్షల అంచనా నిధులతో చేపట్టనున్న ఊర చెరువు 2వ దఫా సుందరీకరణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.గత ప్రభుత్వంలో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేసిన గుత్తేదారులకు బిల్లులు రాక తీవ్ర ఆందోళన చెందుతున్నారని వారి సమస్య పరిష్కారం కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం గూడెం గ్రామంలో రూ.5 లక్షల జిమ్ నిర్మాణం, రూ.4 లక్షలతో నూతన ముధిరాజ్ సామూహిక భవనం, రూ.20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సర్పంచ్ దేవా రాజశ్రీ, అధికారులతో కలిసి శంకుస్థాపన చేసి యాదవ సంఘ సామూహిక భవనం,సీసీ రోడ్లను ప్రారంభించి పాఠశాలలో సరస్వతీ దేవి విగ్రహావిష్కరణ చేశారు.అంతకుముందు మండల కేంద్రంలోని మిని స్టేడియంలో జరుగుతున్న క్రికెట్ టోర్నీ ఫైనల్ మ్యాచ్ కు టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్ విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు.ప్రభుత్వ విద్యాలయాలను కాపోడుకోవాల్సిన బాధ్యత సమాజంలోని అందరిపైన ఉందని..ప్రభుత్వ విద్యపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు.ఉన్నత స్థాయికి ఎదగడానికి ఇంటర్ విద్య ప్రాముఖ్యమైందని ప్రతి విద్యార్థి కష్టమనుకోకుండా ఇష్టపడి చదివితేనే ఉత్తమ పలితాలు సాదిస్తారన్నారు.విద్యార్థుల నడవడికపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.కాంగ్రెస్ నాయకులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,ఒగ్గు దామోదర్,లింగాల శ్రీనివాస్,శానకొండ శ్రావణ్,మంకాల ప్రవీన్,రొడ్డ మల్లేశం, మానాల రవి,డీవీ రావు,మెట్ట నాగారాజు,జెల్లా ప్రభాకర్,బోనగం రాజేశం, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య,అయా గ్రామాల కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

### పంచాయతీ పాలకవర్గం సభ్యులకు వీడ్కోలు

గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యుల పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ భవనంలో పాలకవర్గం సభ్యులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శాలువ కప్పి ఘనంగ సన్మానించి స్వీట్స్ తినిపించి ఘనంగా వీడ్కోలు పలికారు.పంచాయతీ పాలకవర్గం సభ్యులు ఎమ్మెల్యేను శాలువ కప్పి ఘనంగ సన్మానించారు.



### ఎస్టీయూ అధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం

మండల కేంద్రంలోని బాలుర ప్రభుత్వోన్నత పాఠశాల అవరణంలో ఎస్టీయూ,టీఎస్ యూటీఎఫ్,డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను మార్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి ఘనంగ సన్మానించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను సత్వరం పరిష్కరించేల ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని ఉపాధ్యాయ సంఘాల కార్యవర్గ సభ్యులు వినతిపత్రమందజేశారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, ఎస్టీయూ జిల్లా ఆర్థిక కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, మండలాధ్యక్షుడు శంకరాచారి, ప్రధాన కార్యదర్శి రామంచ రవీందర్, డీసీసీ రాష్ట్ర కౌన్సిలర్ ప్రవీణ్ కుమార్, టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గిరిబాబు, మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి, నాగయ్య, సతీష్ కుమార్ పాల్గొన్నారు.

# మహిళను హత్య చేసిన వ్యక్తి అరెస్టు

- బంగారు ఆభరణాలు దొంగలించిన హంతకుడిని అరెస్టు చేసిన పోలీసులు

**నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్**
ఇటీవల గుర్తు తెలియని దుండగుడు బంగారు ఆభరణాల కోసం గజ్వేల్ మండలం కొల్గూర్ గ్రామానికి చెందిన మహిళను మతమార్చిన సంగతి విదితమే. ఆ హత్యకు సంబంధించిన దుండగుడిని గజ్వేల్ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ ఎం.రమేష్ విలేకరులతో మాట్లాడుతూ కొల్గూర్ చెందిన మృతురాలు చెన్న శ్యామల ఇంటిలోకి ఒక గుర్తు తెలియని నేరస్తుడు వచ్చాడు. మృతురాలిని నోరు మూసి ఆమెను కిందపడేసి ఆమెపై కూర్చొన్నాడు. మెత్తతో నోరు అదిమి ఆమె ఒంటిపై గల పుస్తెలతాడు, చెవి కమ్మలు గుంజుకొని, నగదు రూ.6 వేలు తీసుకొని ఆమె చనిపోయిందనుకొని వెనుక డోర్ నుండి పారిపోయాడు. ఈ విషయంలో ఇన్స్పెక్టర్ జాన్‌రెడ్డి కేసు నమోదు చేసుకొని పరిశోధన ప్రారంభించారు. నేరస్తుడిని పట్టుకొనేందుకు పోలీసులు అధునాతన సాంకేతిక టెక్నాలజీ ఉపయోగించారు. మంగళవారం నిందితుడు గజ్వేల్ పట్టణానికి చెందిన సుంకరి భానుగా గుర్తించారు. నిందితుడు ఇస్త్రీ షాపు పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. మద్యం కల్లు తాగడానికి అలవాటుపడి ఇస్త్రీ షాప్ ద్వారా వచ్చిన డబ్బులు అవసరాలకు సరిపోక దొంగతనానికి పాల్పడ్డాడు. హైదరాబాద్, హనుమకొండలలో హెూటల్స్‌లో సప్లయిర్‌గా పనిచేసాడు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్ పెట్టినా అది సరిగా నడవక పోవడంతో అప్పులు ఎక్కువ అయి షాప్ ముసివేసాడు. తరువాత డ్రై క్లీనింగ్ పెట్టుకున్నా అదీ సరిగా నడవలేదు. దీంతో అప్పులు రోజురోజుకి ఎక్కువకవడంతో ఎత్తిన చిట్టి పైసలు కట్టలేక కుటుంబ కుటుంబ పోషణ భారంగా మారింది. డబ్బులు సులువుగా సంపాదించాలని అనుకోని మొన్నటి ఎలక్షన్ సమయంలో కౌన్సిలర్ రవీందర్‌ను బెదిరిస్తే డబ్బులు ఇస్తాడని అనుకున్నాడు. అతనికి ఆకాశరామన్న బెదిరింపు లెటర్‌ను అతని ఇంట్లో వేసి భయభ్రాంతులకు గురి చేసాడు. డబ్బులు ఇవ్వకపోతే కౌన్సిలర్ భార్యా పిల్లలను చంపేస్తా అని బెదిరించాడు. ఈ విషయంలో నిందితుడుపై గజ్వేల్ పీఎస్‌లో కేసు నమోదు అయింది. నిందితుడికి మద్యం తాగడానికి డబ్బులు సరిపోకపోవడంతో కల్లు తాగటం అలవాటు చేసుకున్నాడు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం కొల్గూర్ వెళ్లి కల్లు తాగిన తరువాత అక్కడ రోడ్డు పక్కన ఉన్న శ్రీనివాస్ కిరాణా షాప్‌లో సిగరెట్ తీసుకొని తాగేవాడు. ఆ క్రమంలో ఆ షాప్‌లో భార్యా భర్తలు ఇద్దరు ముసలోళ్లు ఉండటం గమనించాడు. వారితో మాటమాట కలిపి రోజు వారి దినచర్యలు తెలుసుకున్నాడు. ముసలామె ఒంటిపై నగలు ఉండటం చూసి ఎలాగైనా ఆ ముసలామే దగ్గర నుంచి బంగారం వస్తువులు దొంగిలించాలనుకున్నాడు. కుటుంబ పోషణ, అప్పులు, చిట్టిపైసలు కట్టాలని అనుకొని పథకం ప్రకారం వారి ఇంట్లో చొరబడ్డారు. కిరాణం షాప్ కౌంటర్‌లో గల డబ్బులు దొంగిలించి, ఆపై బాత్రూం నుంచి హాల్‌లోకి వస్తున్న మృతురాలిని వెనుక నుంచి నోరు మూసి కిందపడేసాడు. ఆమెపై కూర్చొని పక్కన గల బెడ్‌లో ఉన్న దిండు తీసుకొని ముఖంపై బలంగా అదిమాడు. ఆ సమయంలో భయభ్రాంతులకు గురైన మృతురాలికి బీపీ పెరిగి స్పృహ కోల్పోవడంతో చనిపోయింది. ఆమె ఒంటిపై గల బంగారు ఆభరణాలు దోచుకొని పరారయ్యాడు. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు నిందితుడి వద్ద నుంచి మూడున్నర తులాల బంగారు పుస్తెలతాడు, కమ్మలు, నగదు రూ.54 వేలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపారు' అని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ పరుశురాం, తొగుట హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, గజ్వేల్ క్రైమ్ కానిస్టేబుల్స్ నవీన్, రామొల్ల వెంకటెష్, నరేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.



## కామారంలో విగ్రహాల ఆవిష్కరణ

**నవతెలంగాణ-చిన శంకరంపేట**
మండల పరిధిలోని కామారం గ్రామంలో బుధవారం భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రామాయంపేట సీఐ వెంకట్ ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో దళిత బహుజన సంఘాలతో కలిసి సీఐ విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం గ్రామంలోని తెలంగాణ తల్లి విగ్రహాన్ని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పట్లొరి రాజుతో కలిసి గ్రామ సర్పంచ్ పూలపల్లి యాదగిరి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాసాయి పేట యాదగిరి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మురళి, దళిత బహుజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.





## సేవాలాల్ మహరాజ్ కమిటీ సమావేశానికి తరలిరండి

**నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్**
సేవాలాల్ మహారాజ్ ఉత్సాహ కమిటీ ఏర్పాటు కొరకు గురువారం హుస్నాబాద్ లో ఉంటుందని గిరిజనులు అధిక సంఖ్యలో తరలి రావాలని గిరిజన నాయకుడు గుగులోతు రాంబాబు నాయక్ కోరారు. బుధవారం హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య గిరిజన నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్సవ కమిటీకి ఏడు మండలాల నుంచి గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భాస్కర్ నాయక్, కౌన్సిలర్ సరోజన, సీనియర్ నాయకులు సునావత్ మోహన్ నాయక్, బానోతు శ్రీనివాస్ నాయక్, భాస్కర్ నాయక్, చిన్న నాయక్, బిఖ్యా నాయక్, రవి నాయక్, తిరుపతి నాయక్, మోహన్ నాయక్, జోహర్ లాల్ నాయక్, రాజు నాయక్, తిరుపతి నాయక్ పాల్గొన్నారు.



## మోగి పురుగు నివారణపై రైతులకు అవగాహన

**నవతెలంగాణ- సిద్దిపేటరూరల్**
వరిలో మోగిపురుగు నివారణపై రైతులు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి పరశు రాంరెడ్డి అన్నారు. బుధవారం సిద్దిపేటరూరల్ మండల పరిధిలోని రావూరుకుల గ్రామంలో రైతులకు మోగి పురుగు నివారణపై తోర్నాల వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలతో కలిసి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పెద్ద లింగారెడ్డిపల్లి, సీతారాంపల్లి, చింతమడక గ్రామాల్లోని వరి పంట కులాలను సందర్శించి మొగి పురుగు ఉధృతిని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు సస్య రక్షణ చర్యలు పాటిస్తే మంచి దిగుబడి పొందే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో కవిత రవీందర్ వ్యవసాయ విస్తరణ అధికారులు గీత, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.



## పందిల్ల సర్పంచ్ రమేష్‌కు సన్మానం

**నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ :** సర్పంచ్‌ల ఐదు సంవత్సరాల కాలం పూర్తి కావడంతో హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్‌ను గ్రామ మహిళా సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. గ్రామంలో సన్మాన సభ ఏర్పాటు చేసిన మహిళా సంఘం సభ్యులు సర్పంచ్ రమేష్ లహరి దంపతులకు పుష్ప గుచ్చం అందజేసి సన్మానించారు. ఐదు సంవత్సరాలు కాలంలో గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు. హుస్నాబాద్ మండలంలో పందిళ్ల గ్రామానికి ప్రత్యేకత తీసుకువచ్చారని సర్పంచ్ రమేష్ ను అభినందించారు.



## వెల్దుర్తి ఎస్సైగా నవత గోడు పదవి బాధ్యతలు

**నవతెలంగాణ- వెల్దుర్తి**
వెల్దుర్తి ఎస్ఐగా నవత గౌడ్ పదవీ బాధ్యతలు చేపట్టారు. రాజన్న సిరిసిల్లలో ఎస్సైగా విధులు నిర్వహించి ఇక్కడికి బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు మండల ప్రజలు, నాయకులు సహకరించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానన్నారు. ఇక్కడ ఎస్సై గా పని చేసిన మధుసూదన్ గౌడ్ మెదక్ సూపరింటెండెంట్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.



## మృతుని కుటుంబానికి నవీన్ గుప్తా ఆర్థిక సాయం

**నవతెలంగాణ-నర్సాపూర్**
మండల కేంద్రమైన శివంపేటకు చెందిన పెద్దకోళ్ల లచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా మృతుని కుటుంబానికి రూ.5 వేల నగదు, నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గణేష్, కొడకాంచి రవీందర్ గౌడ్, బిజిలిపురం సత్తయ్య, కమలయ్యగారి వెంకటేష్, వంజరి నాగభూషణం, ఈసారపు శ్రీనివాస్ గౌడ్, ఒర్రె మల్లేష్, సాకలి నారాయణ, జోగాని పోశయ్య, కుంట లింగం, పోచయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# రైస్ మిల్లుల తనిఖీ

**నవతెలంగాణ-బెజ్జంకి**
మండల పరిధిలోని అయా గ్రామాల్లో రైస్ మిల్లులను తహసిల్దార్ ఎర్రోల్ల శ్యామ్ ఆర్ఐ సుహాసితో కలిసి బుధవారం తనిఖీలు నిర్వహించారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం అయా మిల్లులకు కేటాయించిన వరిధాన్యానికి భద్రత కల్పించి నాణ్యత ప్రమాణాలు పాటించాలని రైస్ మిల్లుల యాజమాన్యాలకు తహసిల్దార్ శ్యామ్ సూచించారు.ప్రభుత్వం కేటాయించిన వరిధాన్యంలో అవకతవకలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు చేపడుతామని తహసిల్దార్ హెచ్చరించారు.




## శేరిపల్లి పాఠశాలలో స్వయంపరిపాలన



**నవతెలంగాణ-నార్సింగి**
మండల పరిధిలోని శేరిపల్లిలోని ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడిగా ప్రణయ తేజ, జిల్లా విద్యాశాఖ అధికారిగా శివ లింగం, జిల్లా కలెక్టర్‌గా పవిత్రలు వ్యవహరించారు. అనంతరం విద్యలో ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు వడ్ల శ్రీనివాసులు, విద్యా కమిటీ చైర్మెన్ స్వామిలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతి, జగన్నాథం, యాదగిరి, రాజు, మాధవి, శాంతి కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మద్దూరులో ఉర్సు



**నవతెలంగాణ-మద్దూరు**
నేడు మద్దూరు మండల కేంద్రంలో హజ్రత్ సయ్యద్ దావుషా 138 ఉర్సు ఘనంగా నిర్వహించనున్నట్లు ఉర్సు సదర్ కోదూరు మొహమ్మద్ జిలాని సిద్దిక్ బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .మండల కేంద్రంలో గత 137 సంవత్సరాల నుండి ఉర్సు పండుగ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు గురువారం అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు.

## కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్‌ని కలిసిన తొగుట సీఐ



**నవతెలంగాణ-తొగుట**
తొగుట సీఐ ఎస్కె లతీఫ్ కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. బుధ వారం సీఐ విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ని కొంపల్లి లో తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసామని తెలిపారు.

## పాములపర్తి పాలకవర్గానికి సన్మానం




**నవతెలంగాణ-మర్కుక్**
మండల పరిధిలోని పాములపర్తి గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యుల పదవీకాలం ఐదు సంవత్సరాలు పూర్తి కావడంతో బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ తిర్మల్ రెడ్డి తో పాటు పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించి ,జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింలు, క్రాంతి, గ్రామస్తులు ,తదితరున్నారు.

## సర్పంచ్‌లకు వీడ్కోలు సమావేశం



**నవతెలంగాణ-బెజ్జంకి**
సర్పంచ్ పదవి గ్రామస్తులందరూ ఒకె కుటుంబ సభ్యులేననే భావనను కల్పించిందని లక్ష్మీపూర్,బెజ్జంకి క్రాసింగ్ గ్రామాల సర్పంచులు ముక్కీస తిరుపతి రెడ్డి,టేకు తిరుపతి ఆనందం వ్యక్తం చేశారు.బుధవారం మండల పరిధిలోని లక్ష్మీపూర్,బెజ్జంకి క్రాసింగ్ గ్రామాల పంచాయతీ కార్యాలయాల వద్ద ఎంపీటీసీ ముక్కీస పద్మ,అయా గ్రామాల మహిళ సంఘాల,యువజన సంఘాల సభ్యులు పంచాయతీ పాలకవర్గం సభ్యులను శాలువాలు కప్పి సన్మానించి జ్ఞాపికలను అందజేసి ఘనంగా వీడ్కోలు పలికారు.లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన పెండ్యాల బాపురెడ్డి ఆకాల మరణం తీవ్ర మనస్థాపానికి గురి చేసిందని సర్పంచ్ ముక్కీస తిరుపతి అవేదన వ్యక్తం చేశారు.ఐదేళ్ల పాటు పంచాయతీ పాలకవర్గ సభ్యులకు సహకరించిన ప్రజలకు,అధికారులకు సర్పంచులు కృతజ్ఞతలు తెలిపారు.


## సమాజ సేవతో మానసిక సంతృప్తి



**నవతెలంగాణ-కొండపాక**
సమాజ సేవతో మానసిక సంతృప్తి కలుగుతుందని కొండపాక మండలం సిరిసినగండ్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్ద విఠల్ అన్నారు. క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాజుల శ్రీనివాస్ జ్ఞాపకార్థం సిరిసినగండ్ల ఉన్నత పాఠశాల లోని పదో తరగతి చదువుతున్న 42 మంది విద్యార్థులకు పరీక్ష అట్టలు,పెన్నులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ దాతలు అందించే సహాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండడానికి ప్రయత్నించాలన్నారు.క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లింగ శ్రీనివాస్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు ప్లేట్లు, దుస్తులు, పరీక్ష అట్టలు,టాలెంట్ టెస్ట్ మరియు సమాజానికి అవసరమైన సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు దయానంద సరస్వతి పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## దుబ్బాక సర్కిల్ ఇన్స్పెక్టర్ గా

- పీ.శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ



**నవతెలంగాణ-దుబ్బాక**
దుబ్బాక నూతన సర్కిల్ ఇన్ స్పెక్టర్ ( సీ ఐ) గా పీ.శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు.బుధవారం సిద్దిపేటలోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ అనురాధ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.వారు మాట్లాడుతూ ,మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని, శాంతి భద్రతలకు పెద్దపీట వేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సీపీ అనురాధ సూచించారన్నారు.